సంపుటి : 2 మార్చి -2011 సంచిక : 7

# అద్భుతఘడియ

మాసపత్రిక

ADHBHUTHAGHADIYA

## దైవజనులు శాంతవర్దన్‌గారిచే శుభసందేశ అద్భుత మహాసభలు

1.బెంగ్లూర్ మహానగరంలో(మిస్పా చర్చిలో మరియు బెంగ్లూర్ తెలుగు చర్చిలో)



2.తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మహాసభలు



## 3.కిష్ణాజిల్లా కంచికచర్లలో మహాసభలు



బెంగ్లూర్‌లో కిరణ్ (చైనా) మరియు విజయ్‌ల వివాహాలను దైవజనులు శాంతవర్ధన్‌గారు జరిగించారు



## Dr.T.L.Osborn గారి Miracle Life Seminar మరియు బహిరంగ సభలు




## Bible Society of India ద్విశత వార్షికోత్సవ మహాసభలు, గుంటూర్



(1)



(2)



(3)



(4)



(5)



(6)



(7)



(8)



1.2.Dr.T.L.Osborn గారితో Dr.M.S.శాంతవర్ధన్ దంపతులు, కుటుంబ సభ్యులు

3.4. శాలువ కప్పుతున్న వారి చిన్న కుమారుడు Samuel Suneeth Vardhan

5.రెండవ కుమారుడు Dr.Jakie గారి కుటుంబం

6. ప్రఖ్యాత సువార్తికులు శ్రీ యుతులు సతీష్ కుమార్, మరియు శ్రీ అనిల్‌గార్లతో దైవజనులు శాంతవర్ధన్‌గారు

7.ప్రత్తిపాడు MLA శ్రీమతి M. సుచరితగారు వారి భర్తగారిచే దైవజనులు శాంతవర్ధన్‌గారికి సన్మానం

8.పాస్టర్ స్తోత్రపతి రాజు దంపతులచే దైవజనులు శాంతవర్ధన్‌గారికి సన్మానం

**అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886**

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| | | | |
|---|---|---|---|
| ప్రతి సోమవారం ఉదయం గం. 6-30 ని.ల కు శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం ఉదయం గం. 6-30 ని.ల కు ఆరాధన T.V. ఛానెల్లో | ప్రతి శుక్రవారం రాత్రి 8 గంటల నుండి 8.30 ని.ల వరకు రక్షణ T.V. ఛానెలో | ప్రతి శనివారం రాత్రి 7.30 గంటల నుండి 8 గంటల వరకు సువార్తవాణి T.V. ఛానెల్లో గుంటూరుజిల్లా |


Regd. No : GTR/58/2009-2011

RNI. No. : APTEL/2008/26593


To

If undelivered please return to :


ADBHUTHA GHADIYA

**P.O. Box - 306,**

**Kannavarithota 4th Line,**

**GUNTUR - 522 004. A.P. INDIA**



Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 4th Line, GUNTUR - 522 004.

## అద్భుతఘుడియ

Volume-10, February-2011

Chief adviser





అడ్రస్ :

**అద్భుతఘుడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**

**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


**సంవత్సర చందా రూ. 200/-లు.**
**విడిప్రతి రూ. 20/-లు**



# సంపాదకీయ శుభసందేశం

ప్రియ అద్భుత ఘుడియ పాఠకులకు ప్రభువైన యేసు క్రీస్తు నామంలో శుభాకాంక్షలు.

మీ నిమిత్తం గుంటూర్ ఎల్షద్దాయ్ చర్చిలో సదా ప్రార్ధనలు కొనసాగుతూవున్నాయి. యధావిధిగా మార్చి 9 నుండి 40రోజులు ఉపవాస ప్రార్ధనలు జరుగుతాయి. మీ ప్రార్ధన అక్కరలను వ్రాసి పంపితే వాటికోసం యిక్కడ ప్రార్ధన చేయడం జరుగుతుంది. మీ ప్రతి ఉత్తరంలో మీ పేరు,అడ్రస్, **ముఖ్యంగా మీ టెలిఫోన్ నంబర్** వ్రాయడం మరువకండి. కొన్నిసార్లు దైవజనులు మీకు ఫోన్ చేసి నేరుగా ప్రార్థించే అవకాశం కూడా తద్వారా లభ్యమైతుంది. మరువకండి.

గుంటూర్ నగరం ఒకరీతిగా ఆంధ్రరాష్ట్రంలోని క్రైస్తవులకు కేంద్రపట్టణంగా వున్నట్లు చెప్పుకోవచ్చు. ఇక్కడ100సం॥రాలకు పైబడిన క్రైస్తవ కళాశాలలు, వైద్యాలయాలు వునాయి. అలనాటి మిషనరీలు ఎంతో దూరదృష్టితో క్రైస్తవుల నిమిత్తం సంపాదించిపెట్టిన ఆస్థిపాస్థులను నేటి క్రైస్తవ నాయకులు అన్యులకు తెగనమ్ముతున్నప్పటికి క్రైస్తవ పుష్పసుగంధ పరిమళాలు యింకా యిక్కడ వీస్తూనే వున్నాయి. గుంటూర్‌లో మా తండ్రిగారైన డా.శాంతవర్ధన్ గారు 1984 ఒకసారి, 1997 ఒకసారి ఆయనకు ఆప్తమిత్రులు ప్రఖ్యాత సువార్తికులు అయిన దైవజనులు డా. D.G.S. దినకరన్ గారిని రెండు మారులు గుంటూర్‌కాహ్వానించి మహా వైభవంగా Jesus Calls మహా సభలను నిర్వహించారు. స్థానిక క్రైస్తవులలో అప్పటి నుండి ఒక గొప్ప ఉజ్జీవ శకం ప్రారంభమైంది. గత సంవత్సరంలో, ఫిబ్రవరిలో పాల్‌దినకరన్‌గారిని, ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ప్రపంచ ప్రఖ్యాత సువార్తికుడు డా. T.L.OSBORN గారిని రెవ.డా. P.N.S.చంద్రబోస్ గారు ఆహ్వానించడం జరిగింది. ఆ సభలకు డా.శాంతవర్ధన్‌గారు వారి కోరికపై Patronగా వ్యవహరించడం జరిగింది. అలాగే గుంటూర్‌లో ఫిబ్రవరి నెల 19,20,21వ తేదీలలో Bible Society Of India ద్విశాతాబ్ది మహోత్సవాలు కూడా వైభవంగా జరిగాయి. ఆ మహోత్సవాలకు తెలుగులో Theme Song ను తొలిరోజు ఆహ్వానగీతికను, మలిరోజు ఆత్మార్పణ గీతాన్ని దైవజనులు డా.శాంతవర్ధన్‌గారు రచించగా, వారి రెండవ కుమారుడు, నా తమ్ముడు యువ అంతర్జాతీయ సంగీత దర్శకుడు డా.జేకిగారు సంగీతాన్ని సమకూర్చి భరతనాట్యం, కూచిపూడి నాట్యలద్వారా ప్రదర్శనివ్వడం జరిగింది. Bible Society Of India 200 సం॥రాలు పూర్తైన సందర్భంగా 200 మంది గాయకులతో (choir) డా.జేకి పలు సంగీతకారులతో దివ్యసంగీత విభావరి జరిగించి దేవుని ఘనపరచారు. ఆ సభలలో పాల్గొంటూనే, సం॥ క్రితమే మాట యిచ్చిన తూర్పుగోదావరి జిల్లాలోని అనపర్తిలో Bible Mission వారు జరిపిన సభలలో మరియు కృష్ణాజిల్లా కంచికచర్లలో పాస్టర్.శాంతయ్యగారు జరిపించిన సభలలో శాంతవర్ధన్‌గారు, వారి బృందంతో పాల్గొని దేవుని పరిచర్య అద్భుతంగా జరిగించారు. తిరిగి మార్చి నెలాఖరులో బర్మా, మిజోరాం, రాష్ట్రాలలో పరిచర్య జరిగించబోతున్నారు.ప్రార్థించి ఆర్ధిక సహాయం చేసి పంపించేవారు మీరే. మీరే మీ కానుకలిచ్చి ఈ సభలలో అనేక ఆత్మలు రక్షించబడునట్లు ప్రోత్సహించాలని, ప్రత్యేకంగా ప్రార్థించాలని మనవి చేస్తున్నాం. గుంటూర్, విజయవాడల మధ్య దాదాపు 2 ఎకరాల స్థలంలో దైవదర్శనాన్ని బట్టి స్థాపించబోతున్న అద్భుతఘుడియ దైవిక మహిమ శాల(Abode of God's Glory) నిమిత్తం 1లక్ష రూపాయలు చొప్పున కానుక యిచ్చే 120 మంది గానీ, లేక 10వేల రూపాయల చొప్పున కానక యిచ్చే 1200 మందినిగానీ దేవుడు లేపునట్లు ప్రార్థించండి. మీరు వారిలో ఒకరు కావచ్చు. దేవుని కృపను బట్టి సంపూర్ణంగా నేను మీ ప్రార్ధనల వలన కోలుకున్నాను. ఇంకా బలమైన పరిచర్య జరుగునట్లు ప్రార్థించండి

ఇట్లు ప్రభువునందు మీ ఎడిటర్

**షాలి**

**ముఖ్య గమనిక** పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులను Good News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్ పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.**

**ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. **10145262311**

గుంటూరు S.B.I. నగరంపాలెం బ్రాంచి నంబర్ **4104** అకౌంట్ హోల్డర్ **M.S.శాంతవర్ధన్**

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత [illegible] పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.



బిషప్ డా॥M.S.శాంతవర్ధన్ గారు

# శక్తి చేత కాదు బలము చేత కాదు

**"శక్తి చేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను". -జెకర్యా4:7.**

# అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం

## దేవుని వాగ్దానాల నెరవేర్పు

**"వారి ప్రాణమును మరణమునుండి తప్పించుటకును కరవులో వారిని సజీవులుగా కాపాడుటకును యెహోవా దృష్టి ఆయన యందు భయభక్తులు గలవారి మీదను ఆయన కృపకొరకు కనిపెట్టు వారిమీదను నిలుచుచున్నది"(కీర్తన33:18-19).**

దేవుడు 1977వ సంవత్సరం జనవరి 1వ తేదీ నాకిచ్చిన దేవుని వాగ్దానమిది. ఆ సంవత్సరం ఈ వాగ్దానం నెరవేరుతుందని నేను నమ్మాను. జూన్ నెలలో నా కడుపులో చిల్లప్రేగు **(appendix)** పేలిపోవడం, వారం రోజులు నేను మరణ ఛాయలో వుండి చివరకు దేవుడు నా అంతరంగ స్వరంద్వారా **'నేను పొందిన దెబ్బల వలన నీకు స్వస్థత'** అని పదే పదే మాట్లాడడం వలన నేనా మాటలు నమ్మి మరణదూతను గద్దించినప్పుడు నాకు మరణమెలా తప్పిపోయిందో నేను పోయిన సంచికలో వివరించాను.

ఆ సంవత్సరానికై జనవరి మొదటి తారీఖునాడిచ్చిన దేవుని వాగ్దానం నెరవేరి నాకు మరణం తప్పిపోయింది. నాకు సర్జరీ చేసిన డాక్టర్ నేను బ్రతకడం చూసి మిక్కిలి ఆశ్యర్యపడ్డాడు. అది నిజంగా దేవునికార్యమే అని ఆ అన్యుడు కూడా ఒప్పుకున్నాడు.

అయినా సంపూర్ణ స్వస్థత నాకు వెంటనే చేకూరలేదు. 40 రోజులు నేను మిషన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వుండి పోవాల్సి వచ్చింది. అయినా నేను చనిపోకపోవడం అనేకులకు వింతగానే వుండిపోయింది.

ఆ మిషన్ ఆస్పత్రిలో ప్రతి రోజు సాయంత్రం 6గం॥ల నుండి 7గం॥ల వరకు ప్రార్థనలు జరిగేవి. ఒక రోజు సాయంత్రం నేను మేడపై నా **special room** నుండి దిగివచ్చి నా సాక్ష్యం చెప్పాలని ఆ ప్రార్థన నడిపించే ఆమె కోరితే నేను సరే అన్నాను.

కానీ ఆ మధ్యాహ్నం **vellore medical college hospital** లో చదివిన ఒక డాక్టర్‌గారు వచ్చి నన్ను క్షుణంగా పరిక్షించారు. నా కడుపు కోసి నా కడుపులో వున్న విషతుల్యమైనదంతా తీసివేసినా ఆ సర్జరీ గాయం నా కుడుపులో ఒక లోయవలె వుండి ఎంతమాత్రం మానలేదు. ఆ రోజు ఆ గాయాన్ని **clean** చేసిన నర్స్ యింకా ఆ గాయం చీము పట్టి వుండడాన్ని డాక్టర్‌కు చూపించింది. 105 డిగ్రీలకు పైగానే జ్వరముంది. **B.P** కూడా దాదాపు చాలా విపరీతంగా, **high** గానే వుంది. దాంతో డాక్టర్‌గారు నేను మంచంపై నుండి ఎంతమాత్రం కదలకూడదని ఆజ్ఞాపించి వెళ్లాడు.

ఆ సాయంత్రం హాస్పటల్ ఆవరణలో క్రింద చేరిన నర్సులు, రోగుల సహాయకులు పాటలుపాడ్తూ నా కొరకు కనిపెడ్తున్నప్పుడు నాకు చాలా దు:ఖమనిపించింది. ఆ ప్రార్థనలు జరిపించే సోదరి పైకి నారూంలోనికి వచ్చి నా పరిస్థితిని గూర్చి **ward nurse** చెప్పిందని యింకెవరితో అయినా ఆ ప్రార్థన జరిగిస్తామని, నా ఆరోగ్యం కోసం ప్రార్థిస్తామని చెప్పి వెళ్లింది. నాకన్నీరాగలేదు.

'ఏంటి ప్రభువా! నన్నైతే మరణం నుండి తప్పించావు కానీ నా గాయం మానలేదే? నాకు ఆరోగ్యం కలగలేదే యింకా?' అని మిక్కిలి దు:ఖంతో, రోషంతో ప్రభుని ప్రశ్నించాను.

అందుకు ఆత్మతండ్రి బైబిల్ తెరచి చూడమన్నాడు. అతి కష్టంమీద నేను లేచి కూర్చొని నా తలగడ క్రింద వున్న బైబిల్ గ్రంథం తెరవగానే ఈ వాక్యం మీద నా కళ్లు పడ్డాయ్. **"------ అయితే నేను నీకు ఆరోగ్యము కలుగజేసెదను నీ గాయములను మాన్పెదను; ఇదే యెహోవా వాక్కు" (యిర్మీయా30:17).**

నాకు మిక్కిలి ఆశ్చర్యం కలిగింది. దేవుడు నాతో మాట్లాడాడని నాకు రూఢిగా అనిపించింది. దేవుడనేకరీతులుగా మనతో మాట్లాడ్తాడు. నేను బైబిల్ గ్రంథాన్ని తరచి చూస్తే దేవుడు మానవునితో మాట్లాడే 21 మార్గాలు నాకు కనిపించాయ్. నేను మరణావస్థలో వున్నప్పుడు 1977 జూన్‌లో దేవుడు **'నేను పొందిన దెబ్బల వలన నీకు స్వస్థత'** అని **నా అంతరంగ స్వరం** ద్వారా మాట్లాడాడు. నెల రోజుల తర్వాత యిప్పుడు **'దేవుని వాక్యం'** (దేవుని పలుకులు) ద్వారా నాతో మాట్లాడాడు. దేవుని వాక్యమంతటిని **'లాగోస్'**గా పేర్కొనడం జరిగింది. కానీ మనం ఆత్మచేత నడిపించబడి బైబిల్లోని ఒక అధ్యాయం మనం చదువుతున్నప్పుడు ఏదో ఒకవాక్యం మన హృదయానికి బలంగా తాకుతుంది. అదే దేవుడు మనకాపరిస్థితుల్లో అనుగ్రహించిన **రేమావాక్కు**(దేవుని పలుకు) అని గ్రహించాలి. ఆ రేమా వాక్కు హెచ్చరిక వాక్కు కావచ్చు లేక ఆదరణ వాక్కు కావచ్చు లేక మనమున్న పరిస్థితిలో దేవుని చిత్తాని బయల్పరుస్తున్న సంగతైనా కావచ్చును.

యేసుప్రభువు (లూకాసువార్త 4వ అధ్యాయం16 నుండి 19వ వచనంలో) దేవాలయంలో ప్రవేశించినప్పుడు ఆయన యెషయా గ్రంథం తెరవగానే ఈ వాక్యభాగం ఆయనకు దొరికొంది. తాను ఈ లోకానికి ఎందుకొచ్చాడో, పరలోక తండ్రి వాక్యమనే రేమా వాక్కుల ద్వారా కుమారునికి బయల్పరచగా అది ఆయన దాన్ని చదివి ప్రజలకు వినిపించినప్పుడు అందరూ ఆశ్చర్యచకితులై అయనను తేరి చూచినప్పుడు

ఆయన-మీ వినికిడిలో ఈ లేఖనం నెరవేరిందని వారికి ప్రకటించాడు. హల్లేలూయా!

ఇలా దేవుడు తనవాక్యం ద్వారా తరచు మనతో మాట్లాడవచ్చు. అయితే లాటరీ తీసినట్లు దేవుని శోధిస్తూ 'నీ చిత్తం బయల్పరచు ప్రభువా యిప్పుడు నాకు అని **sudden** గా దేవుని శోధిస్తూ బైబిల్ తెరచి చూడ్డం మంచిదికాదు. **sometimes it may be SOULISH** మనకు ఆత్మ నింపుదల ఎంత అవసరమో **(INFILLING OF THE HOLY SPIRIT)** ఆత్మ నడుపుదల కూడా **(GUIDANCE OF THE HOLY SPIRIT)** కూడా అంతే అవసరం.

ఆత్మతండ్రి నడిపించినప్పుడే మనం అలాచేయాలి లేకుంటే అభాసుపాలవుతాం. సాతాను(భ్రమపరచు ఆత్మ) పరిధిలోనికి పడిపోతాం.

ఒకడు 'ప్రభువా! నీచిత్తం చేయాలని ఎంతో ఆశిస్తున్నాను. నీ చిత్తం నాకు కనపరచు' అని తటాలున బైబిల్ తెరచి చూస్తే 'యూదా పోయి ఉరిపెట్టుకొనెను' అని వచ్చిందట. దాంతో ఖంగుతిని బైబిల్ మూసి 'ఈ సారి నిజంగా నీ చిత్తం నాకు బయల్పరచు ప్రభువా' అని బైబిల్ తెరవగానే 'నీవును పోయి ఆలాగున చేయుమని' వచ్చిందట. దాంతో మరింత కంగారుపడి బైబిల్ మూసి 'ప్రభువా! ఈ సారి ముచ్చటగా మూడవ సారి, చివరిసారి నిజంగా నీ చిత్తాన్ని బయల్పరుస్తూ నాతో మాట్లాడమని ఆ అగంతకుడు బైబిల్ తెరవగనే 'త్వరపడి నీవాలాగు చేయుము' అని వచ్చిందట. అప్పటినుండి అతడు లాటరీ పద్ధతిలో బైబిల్ తెరచి దేవునిచిత్తం కనుగొనే విధానం మానేశాడట. నవ్వుతున్నారా? మీరు కూడా అలా చేసే వారిలో వొకరిగా వున్నారా? ముందు మీరు పరిశుద్ధాత్మతో నింపబడండి.

నేను ముందే చెప్పినట్లు దేవునివాక్యం వొక అధ్యాయమంతా మనం అధ్యయనం చేసినా అందులో ఏదో వొక వాక్యమే మన హృదయానికి బలంగా గ్రుచ్చుకోవచ్చు. అది హెచ్చరిక వాక్కు కావచ్చు లేక వాగ్దానవాక్కు కావచ్చు.

వొక దేవుని సేవకుడు పన్ను విరిగి **septic** అయి నోరంతా వాచి ఆస్పత్రిలో చేరి అప్పటికే 2 వేలరూపాయలు ఖర్చుపెట్టుకున్నాడు. తనకెందుకంత దుస్థితి పట్టిందా అని ఆలోచించుకుంటూ ఆ రోజు తన వాక్యభాగం చదువుకొంటూ వుండగా ఆ అధ్యాయంలో వొక మాట అతని హృదయానికి గట్టిగా గ్రుచ్చుకొంది. ఆ వాక్య మేదంటే **"---దుష్టుల పళ్లు విరగగొట్టువాడవు నీవే" (కీర్తన3:7).** దాంతో అతడు బెంబేలెత్తిపోయి దేవుని సన్నిధిలో తాను చేసిన దుష్టకార్యమేదో బయల్పరచమని ప్రార్థించి కనిపెట్టినప్పుడు దేవుడు బయల్పరచాడు. తానే దైవసేవకున్ని కాబట్టి తాను దశమభాగాలివ్వనక్కర్లేదనే నిర్ణయానికి వచ్చి ఆ నెల నుండి 200 రూపాయల దశమభాగం యివ్వడం మానివేసిన ఫలితమే యిదని ఆత్మ బయల్పరచాడు.

ఈ రీతిగా మరణంనుండి నా ప్రాణాన్ని తప్పిస్తానని 1977 జనవరి మొదటి తేదీ నాకు వాగ్దానంచేసిన ప్రభువు జూన్ నెలలో నేను మరణావస్థలో వున్నప్పుడు నా అంతరంగ స్వరం **(INNER VOICE)** లేక అంతరంగ పురుషుని స్వరంద్వారా నాతో మాట్లాడి నన్ను మరణం నుండి తప్పించాడు. జూలై నెలలో దేవుని వాక్యంద్వారా **(scriptures)** రేమా వాక్కు దయచేసి నా గాయాన్ని మాన్పుతానని నాకు ఆరోగ్యం కలగజేస్తానని నాకు భరోసా దయచేశాడు.

యిర్మియా గ్రంథంలోని ఆ వాక్యాన్ని నేను **underline** చేసి తిరిగి బైబిల్ దిండు క్రింద పెట్టుకొని పడుకున్నాను. తిరిగి నాలోని ఆత్మ తండ్రి నాతో మాట్లాడుతున్నాడు.

'నేనిచ్చిన వాగ్దానంతో సంతృప్తిచెంది పడుకున్నావేంటి?' అని నన్ను ప్రశ్నించాడు. 'మరింకేం చేయాలి'? అని అన్నాను.

'నీకు నేను చేసిన వాగ్దానం నెరవేర్పు కావాలంటే నీ విశ్వాసాన్ని నీవు కార్యరూపంలో వుంచాలి గదా? **(you must put your faith into action)** అన్నాడు. అవును! క్రియలులేని విశ్వాసం మృతం. మరిప్పుడు నేనేం చేయాలి?

ఇంకా క్రింద పాటలుపాడ్తూ హాస్పిటల్ సిబ్బంది యింకెవరినయినా (నా పరిస్థితిని బట్టి యిక నేనురరాలేనని నిర్ధారించుకొని) పిలవాలనే ప్రయత్నాల్లో వున్నారు. వేంటనే నేనులేచి నాతోవున్న **samuel brother** తో నాకొక క్రొత్త చొక్కా తొడిగించమని చెప్పాను. **nurse** గాని యింకెవరు గాని అప్పుడు **special room** లో నావద్ద లేరు.' వద్దు, వద్దు మీ ఆరోగ్యం బొత్తిగా బాగలేదు డాక్టర్‌గారు మీరు కదలకూడదని చెప్పారు గదా!' అని ఆయన అభ్యంతరం చెప్పినా నేను వినలేదు. బలవంతపెట్టి చొక్కా వేసుకొని బైబిల్ తీసుకొని గబగబా మెట్లు దిగడం ప్రారంభించాను. క్రింద పాటలుపాడ్తున్న వారందరూ తత్తరపడ్తూ కేకలువేస్తూ లేచినిల్చోని నన్ను పట్టుకొని కుర్చీలో కూర్చోబెట్టడానికి ప్రయత్నించారు. నేను వారిని వారించి ఏకధాటిగా 40 నిమిషాలు వాక్యంతో కూడిన సాక్ష్యమిచ్చి తిరిగి మెట్లెక్కి వచ్చి నారూంలో నా మంచంపై పడుకున్నాను. **Incharge Nurse** పెద్దగా కేకలు వేసుకుంటూ వచ్చింది. 'మీరసలు **bed** మీద నుండి అస్సలు కదలకూడదని డాక్టర్‌గారు ఆదేశిస్తే మీరు చేసిన పనేంటండి? ఇప్పుడు మీ **B.P** చూస్తే నాగుండె ఆగిపోతుంది' అని చిర్రుబుర్రులాడ్తూ నా**B.P** చూసి నిర్ఘాంత పోయింది. **B.P** నార్మల్‌గా వుంది. ఆ **B.P** మిషన్ చెడిపోయిందేమోనని **Foriegn made B.P** మెషిన్ తెచ్చి నా **B.P** చూసినా నార్మల్‌గానే వుంది. థర్మామీటర్ పెట్టి చూస్తే జ్వరం లేదు. **Body** టెంపరేచర్ నార్మల్‌గా వుంది. నాక్కూడా ఆశ్చర్యమై నా కడుపు మీది బ్యాండేజ్ లాగేస్తుంటే **Nurse** బలవంతంగా ఆపింది. ఆరోజే నాకు సంపూర్ణ స్వస్థత చేకూరింది.

అబద్ధమాడటానికి దేవుడు నరుడు కాడు. (సంఖ్యా23:19) ఆయన వాగ్దాన భంగమేనాటికి చేయడు. కానీ మనజీవితంలో ఆయన వాగ్దానం నెరవేరాలంటే కొన్ని విషయాలను మనం గమనంలో వుంచుకోవాలి.

1. దేవుని వాక్యంలోని వాగ్దానాలు రేమా వాక్కు ద్వారా మనకు వ్యక్తిగతంగా దేవుడనుగ్రహించాడా లేదా? అని నిర్ధారణ చేసుకోవాలి.
2. దేవుని వాగ్దానాలతో పాటు వుండే నియమాలను మనం నెరవేర్చామా? లేదా? అనేది కూడా పరిశీలించుకోవాలి.

ఉదాహరణకు యోహాను సువార్త 15:7 లో వొక వాగ్దానం వుంది. **'నాయందు మీరును, మీ యందు నామాటలు నిలిచి యుండిన యెడల మీకేది ఇష్టమో అది అడగండి అది మీకు అనుగ్రహింపబడ్తుందని'** యేసుప్రభువు గొప్ప వాగ్దానం చేసి మనచేతికిచ్చాడు. ఈ వాగ్దానాన్ని ఎత్తిపట్టి మగబిడ్డ కావాలని కోరిన అనేకమందిని గూర్చి నేను ప్రార్థించగా దేవుడు వారికి మగపిల్లలనే దయచేశాడు.

కానీ మనం దేవునిలో వున్నామా? లేదా? అనే విషయం మనలను మనం పరిక్షించుకోవాలి. మనం వింటున్న దేవునివాగ్దాన పలుకులు మన హృదయంలో నాటుకున్నాయా? లేదా? వాటిని విశ్వసిస్తున్నామా? లేదా? అని కూడా మనం పరిక్షించుకోవాలి. ఇవేవి పట్టించుకోకుండా అడగమన్నాడు కాబట్టి దైవవిరుద్ధమైన వాటినైనా అడుగుదామనుకుంటే ఎలా కుదురుతుంది? అన్యులతో వివాహం దేవునిచిత్తం కాదు. దేవునిచిత్తానికి విరుద్ధంగా అడిగితే ఏం జరుగుతుంది? (1యోహాను5:14చదవండి) వొకవేళ నీవు దేవుడు నీవడిగింది దయచేసితీరాలనే పట్టుపడ్తే అవి నీకు అనుగ్రహింపబడవచ్చును కానీ అది నీకు క్షేమదాయకం కాదు.

**"వారు కోరినది ఆయనవారికిచ్చెను అయినను వారి ప్రాణములకు ఆయన క్షీణతకలుగజేసెను"అని కీర్తన 106:15** లో వ్రాయబడింది.

3.ముఖ్యంగా ముందు మనం రక్షణభాగ్యం పొందాలి. యేసుప్రభునితో పాటే అన్ని దీవెనలు మనకు అనుగ్రహించబడ్తాయని రోమా8:32లో వ్రాయబడింది. యేసుప్రభునందు విశ్వాసముంచినప్పుడు మాత్రమే ఆయన పిల్లలముగా ఆయనను అడిగిపొందే అధికారాన్ని పొందుకుంటాం(యోహాను1:12).లేకుంటే మనం దేవుని వద్ద భిక్షగాళ్ల వలే వుంటాం. ఆయన ఇస్తే ఇవ్వొచ్చు లేకపోతే లేదు.యేసును బట్టే మనకాయన వాగ్దాలన్ని పొందే వీలు ఏర్పడుతుంది(11కొరింధి1:20).

4.ముఖ్యంగా మనం దేవునియందు, దేవుని వాగ్దానాలలో సంపూర్ణ విశ్వాసముండాలి. అప్పుడే దేవునివాగ్దాన నెరవేర్పు మన జీవితంలో చూడగలం. నమ్మితే దేవునిమహిమను చూడగలం(యోహాను11:40). నమ్మకపోతే? నమ్మువానికి సమస్తం సాధ్యమే(మార్కు9:23). ఇట్టిదైవిక విశ్వాసం పరిశుద్ధాత్మనింపుదల ద్వారానే సాధ్యం. అది ఆత్మవరాలలో వొకటి.

5.దేవుడు ఆకాశవాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తరంగా మన జీవితంలో ఆర్థిక దీవెనలు కుమ్మరించాలంటే ముందు మనం ఆయనకు మన ఆదాయంలో దశమభాగాలను, ప్రతిష్ఠితార్పణలను సమర్పించే వారిగా వుండాలి గదా!(మలాకి3:8-10).

1977 జనవరి 1 వ తేదినాడు దేవుడు నాకిచ్చిన వాగ్దానంలో సగం అంటే మరణంనుండి (కీర్తన33:18-19) తప్పించాడు. రెండవ భాగం కరవులో నన్ను సజీవునిగా వుంచడం. నేను హాస్పటల్ బిల్ దాదాపు 4వేల రూపాయలు చెల్లించాల్సి వచ్చింది. ఇప్పుడా డబ్బు 4 లక్షల రూపాయలతో సమానం. అప్పుడు నా జీతం కేవలం నెలకు 500రూపాయలు. దుర్భర దారిద్ర్యంలో జీవిస్తున్నట్లే లెక్క. మిషన్ కాలేజిలో పనిచేస్తున్న మాకు 6 నెలలకోసారి జీతాలొచ్చేవి. హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యేరోజు దగ్గర పడ్తుండగా నా గుండెలు చాలా చాలా గుబగుబలాడి పోయాయ్. చేతిలో చిన్న మొత్తం మాత్రముంది. అది బిల్లు కట్టడానికి ఎంతమాత్రం సరిపోదు. కానీ మన దృష్టి మన పరిస్థితుల మీద కాక దేవునిమీద, దేవుని వాగ్దానం మీద మాత్రమే ఆధారపడి యుండాలి. శారా తనవైపు, వృద్ధుడైన తన భర్త అబ్రహాము వైపు చూసినప్పుడు సంతానం కలుగుతుందని దేవుడిచ్చిన వాగ్దానాన్ని ఎంతమాత్రం నమ్మలేక అవిశ్వాసంతో నవ్వింది. తమ వేపు, పరిస్థితుల వేపు చూడ్డంమాని వాగ్దానం చేసిన దేవునిమీద దృష్టి నిలిపినప్పుడు మాత్రమే శారా దేవుని వాగ్దానాన్ని నమ్మగలిగింది. అప్పుడే ఆమె మృతగర్భం బిడ్డలనుకనే శక్తిని సంతరించుకొంది.వాగ్దానం చేసిన దేవుడు నమ్మదగిన వాడు ఆయన వాగ్దానాలన్నీ క్రీస్తునందు నిశ్చయములైవున్నాయ్.

హాస్పిటల్ బిల్ ఎలా కట్టాలా? అని నేను మధనపడ్తుండగా **T.K.** మహంతిగారనే వొక బ్రాహ్మణ **convert** సువార్తికుడు తన స్వహస్తాలతో నాకొక ఉత్తరాన్ని వ్రాశాడు. నా ప్రస్తుత పరిస్థితి ఆయనకు ఎంతమాత్రం తెలియదు. ఆస్పత్రిలో తాను చేర్పించిన వొక సోదరికి సహాయంగా కొంత డబ్బు సహాయం పంపమని కోటపాడు నుండి నాకు వ్రాశాడు. నేనే ఆస్పత్రి బిల్ కట్టాల్సిన స్థితిలో వున్నాను. నేనెలా సహాయాన్ని పంపగలను? పంపలేను. ఆ విషయాన్ని ఆయనకు విశదంగా వ్రాసి పంపమని నా భార్యతో చెబితే ఆమె సమ్మతించలేదు. దేవుని బిడ్డలు లేమిలో ఫలిస్తారని నాతో అన్నది. 'సారెపతు విధవరాలు భయంకరమైన క్షామంలో వున్నప్పుడు చివరి భోజనంతిని తాను తనబిడ్డ చనిపోవాలని నిశ్చయించుకున్నప్పుడు, ప్రవక్తయైన ఏలియా, ముందు తనకు అప్పం చేసిపెట్టినప్పుడు ఆమె లోబడినందున కరువు కాలమంతా ఆమె పిండి పిసుకుతొట్టిలో పిండి అయిపోలేదు, నూనెబుడ్డిలో నూనె అయిపోలేదు గదా'! దేవునివాక్యం మన కోసమే గదా అని నన్ను వొప్పించడంతో మా చేతిలోని డబ్బు మా మెడికల్ బిల్‌ను గూర్చి ఏమాత్రం ఆలోచించకుండా అక్కరలో వున్న దైవసేవకుడు మహంతిగారికి పంపించివేశాం. ఆస్పత్రి వారు 4 వేలరూపాయల బిల్లు నెల నెల 200రూపాయలు ఇన్‌స్టాల్‌మెంట్స్(కంతులలో) చెల్లించమని చెప్పి నాకెంతో ఊరట కలుగజేశారు. కానీ నేను కేవలం 200రూపాయలు మాత్రమే చెల్లించాను. రెండవ నెల రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ మొత్తం 200 రూపాయలు కట్టడానికి వెళ్లే సరికి అంతకుముందే ఎవరో వెళ్లి నా **medical bill** అంతా యింకా అధికంగనే ఆస్పత్రి వారికి చెల్లించివేశారని ఆనాటి ఆస్పత్రి **BURSUR** జాన్‌సుందర్రావ్‌గారు చెప్పారు.. ఈనాటికి ఆ బిల్లు ఎవరు కట్టారో నాకు తెలియదు. పైగా నా ఆర్థిక దుస్థితివిన్న మిత్రులొకరు విదేశాల నుండి 14వేల రూపాయల సహాయాన్ని పంపి నన్ను ఆశ్చర్యచకితున్ని చేశాడు. అవును! కన్నీళ్లతో విత్తెడివారు ఆనందగానంతో పనలు మోసుకెళ్లే వొక రోజు తప్పక వస్తుంది.(కీర్తన126:5-6).

******** (సశేషం) *********

## వార్తవళి ---- శుభ సందేశ పరిచర్య వివరాలు

### బెంగళూర్ మహానగరంలో, 2 తెలుగు సంఘాలలో మహాసభలు

2011 జనవరి 28వ తేదీనుండి 31వ తేదీ వరకు దైవజనులు డా.M.S. శాంతవర్ధన్‌గారు కర్ణాటకలోని బెంగ్లూర్ మహానగరంలో 4రోజుల పరిచర్య జరిగించారు. వారు కమ్యూనిస్ట్ చైనాదేశంలో Hard ware Engineer గా పనిచేస్తున్న Kiran మరియు ఆయన సహోదరుడైన Vijay వివాహాలను బెంగ్లూర్ మహానగరంలోజరిగించారు.

మిస్పా తెలుగు చర్చిగ్రౌండ్స్‌లో, బెంగుళూర్ తెలుగు చర్చిగ్రౌండ్స్‌లో జరిగిన 2రోజుల బహిరంగ సభలలో దైవజనులు డా.M.S. శాంతవర్ధన్‌గారు తమ బృందంతో పాల్గొని అద్భుతమైన పరిచర్యను జరిగించారు.

మిస్పా తెలుగుచర్చి సెక్రెటరి శ్రీ.దేవదాస్‌గారు, పాస్టర్. సాల్మన్‌గారు,సంఘపెద్దలు,యితరులు సభలకు విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. యువనాయకులు శ్రీ.సాంసన్.ఎర్రగుంట్ల మరియు శ్రీ.ప్రసన్న.గుర్రాల ఆధ్వర్యంలో స్థానిక గాయనీగాయకులు మరియు church choir గాన బృందం చక్కని సంగీతాన్ని అందించారు.

ఈ సభల నిమిత్తం ప్రత్యేకంగా Jesus Calls మరియు Good News Messengers గాయని శ్రీమతి. ఉషాప్రియన్‌గారు మద్రాస్ నగరం నుండి శాంతవర్ధన్‌గారి ఆహ్వానంపై వచ్చి చక్కగా మన సుమధుర క్రైస్తవగీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించి ఉజ్జీవింపచేశారు.

దైవజనులు శాంతవర్ధన్‌గారి సందేశం అయిపోయేవరకు వొక్కరు కూడా కుర్చీలో నుండి కదలక తదేకంగా దైవసందేశాలను విని స్పందించడం అత్యద్భుతమైన విషయమని I.T. ఇంజనీర్లుగా పనిచేస్తున్న యిద్దరుదంపతులు వ్యాఖ్యానించారు. సర్వసాధారణంగా అరగంట ప్రసంగం వినే సరికే సంఘస్థులు అసహనంగా feel అవుతారని అలాంటిది ఆదివారం ఉదయం శాంతవర్ధన్‌గారు దాదాపు 1 గంట 40 నిమిషాలు దైవ సందేశమిచ్చినా సంఘస్తులెవ్వరూ కదలక దైవజనులు శాంతవర్ధన్‌గారు యింకా యింకా వాక్యం చెబితే బాగుంటుందని అర్రులు చాస్తుండడం చూసి తాను దిగ్భ్రమ చెందానని వొక N.R.I సంస్థ ముఖ్య ఉద్యోగి శ్రీ.Peter గారు అభిప్రాయపడ్డారు.

దైవజనులు శాంతవర్ధన్‌గారిచ్చిన దైవసందేశాలు తమ హృదయాలను సూటిగా తాకి తమనెంతో ఉజ్జీవపరచాయని అనేకులు సాక్ష్యమిచ్చారు. అంతర్జాతీయ యువ సంగీతదర్శకులు డా.జేకి (విజయవాడ) గారి సంగీత నైపుణ్యాన్ని చూసి ప్రజలు అప్రతిభులైపోయారు. అనంతపురం నుండి వచ్చిన పాస్టర్.Moses గారు మన సుమధుర క్రైస్తవగీతాలను బహుశ్రావ్యంగా పాడి వినిపించారు.

Bangalore Telugu Church Pastor.T. త్యాగరాజుగారు శాంతవర్ధన్‌గారితో మాట్లాడ్తూ వారి పరిచర్యను బట్టి తామెంతగానో ఆనందిస్తున్నామని,ఆశీర్వదింపబడ్డామని కొంతమంది సంఘానికి చెందిన అక్రమకారులు చర్చి స్థలాన్ని అన్యాయంగా అన్యులకు అమ్మివేసినందును బట్టి తాము legal battle జరిగిస్తున్నామని చర్చి భవనం, అది వున్నస్థలం అన్యాక్రాంతం కాకుండా ప్రార్థించాలని దైవజనునితో ప్రత్యేకప్రార్థనలు చేయించారు. (పాఠకులు కూడా దేవుడీ విషయంలో న్యాయం జరిగించి ఈ స్థలంలో చర్చి, దేవుని పరిచర్య కొనసాగునట్లు ప్రార్థించండి. అనేక చోట్ల ఆ రీతిగా జరుగుతోంది. దేవుని స్థలాలను అమ్ముకొని ఆస్తులు సంపాదించుకునే వారు ఆ ఆస్తులతో పాటు దైవశాపాన్ని కూడా వారి నిమిత్తం, వారి బిడ్డలు, బిడ్డల బిడ్డల నిమిత్తం సమకూర్చుకుంటున్నారనే విషయాన్ని విస్మరిస్తున్నారు. గెహాజీకేమైందో వారు గుర్తుంచుకోవాలి.-ప్రార్థించండి).

ఆంధ్రప్రదేశ్‌లో దేవుని పరిచర్యలో విస్తృతంగా వాడబడుతున్న దైవజనులు శ్రీ.గుండాల జెమ్స్ ఫిలిప్స్‌గారు (బెంగ్లూర్) దైవజనులు శాంతవర్ధన్‌గారి బృందమంతటికీ గొప్ప విందుచేసి ఆతిథ్యమిచ్చారు.కల్నల్. రావ్ గారు, తదితరులు విమానాశ్రయంలో శాంతవర్ధన్‌గారిని ఎదుర్కొన్నారు. శ్రీ.జేమ్స్ ఫిలిప్స్‌గారు, శ్రీ.Job లివింగ్‌స్టన్ గారు ప్రభృతులు దైవజనులు శాంతవర్ధన్‌గారికి,డా.జేకి గారికి విమానాశ్రయంలో వీడ్కోలు పలికారు.

శ్రీయుతులు ఆదినారాయణ, ఓబులేసు, బాలరాజు మొదలైన వారు వొకప్పుడు భయంకరమైన విగ్రహారాధకులు. దైవజనులు శాంతవర్ధన్ గారి కుటుంబ సాహచర్యం వలన వారి వృద్ధులైన తలిదండ్రులతో సహా ఇంటిల్లిపాది ప్రభుని స్వరక్షకునిగా స్వీకరించి బాప్తీస్మం పొందారు. బెంగ్లూర్‌లో స్థిరపడిన వీరు కుటుంబాల సమేతంగా సభలు జరిగిన పర్యంతం దైవజనులు శాంతవర్ధన్ గారికి వారి బృందానికి అందజేసిన సేవలు, సహాయము ఎంతో అమూల్యమైనవి. దేవుడు వారిని అత్యధికంగా దీవించును గాక! **ఈ సభలలో అనేకమైన అద్భుత సాక్ష్యాలు ఇవ్వబడ్డాయ్**.

---

## హాస్య వల్లరి

### ఎవరు తెలివైన వారు?

ఒక రైల్వే కంపార్ట్‌మెంట్‌లో ఒక అమెరికా దేశస్థుడు, ఒక అరబ్బు దేశస్థుడు,ఒక ఇండియా దేశస్థుడు ప్రయాణం చేస్తున్నారు. తన గొప్ప చాటుకోవడానికి భారతీయుడు వేయి రూపాయల నోటును అగ్గిపుల్ల వెలిగించి కాల్చి బూడిద చేసి చూశారా! నాకు డబ్బంటే లెక్కలేదన్నట్లు పలికాడు. అరబ్బు దేశస్థుడు తన దగ్గరుండే తన దేశ కరెన్సీ 'దీనార్' నోట్ల కట్టను తీసి సింగార్‌లైటర్‌తో కాల్చి బూడిద చేశాడు. అమెరికా దేశస్థుడైతే తన చెక్కు బుక్కు తీసి 10లక్షల డాలర్లకు చెక్కు వ్రాసి ఆ చెక్కును తగుల బెట్టాడు. మిగిలిన యిద్దరు తెల్లబోయారు.

# బెంగళూర్ మహాసభలలో యివ్వబడిన అత్యద్భుతమైన సాక్ష్యాలు (ఆదరణ, రక్షణ భాగ్యం, పుత్రసంతాన దీవెన)

పెద్దన్న అనే బెంగ్లూర్‌కు చెందిన యువకుడు సాక్ష్యమిస్తూ వొకప్పుడు తాను విగ్రహారాధికుడనని యేసుప్రభువే ఏకైక నిజదేవుడనే సత్యం తనకు తెలియదని అయితే తన కుమారుడు అఖస్మాత్తుగా చనిపోయినప్పుడు తన మనసు ఎంతో వికలమైపోయి సత్యాన్వేషణలో పడ్డానని, శాంతవర్ధన్‌గారి T.V. సందేశాలు చూసి బహుగా ఆకర్షింపబడి నిజమైన శాంతిసమాధానాలకై నిరుపేదనైన తాను ఎంతోకష్టంతో డబ్బు సమకూర్చుకొని రైల్లో గుంటూరుకు వెళ్లి తన పరిస్థితినంతా శాంతవర్ధన్‌గారికి వివరించగా వారు కొన్ని రోజులు తనను తమ ఇంట్లోనే వుంచుకొని ఆదరించి ప్రేమతో యేసుప్రభుని గూర్చి ప్రభోదించారని, గుండె చెదరిన తనను రక్షణ భాగ్యంలోనికి నడిపించి బాప్తీస్మమిచ్చారని తనకు THOMPSON అని పేరు పెట్టి దేవుడు నిన్ను చల్లగా చూస్తాడు. భయపడకుండా ఇంటికి వెళ్లు యేసయ్య నీకు తిరిగి కుమారున్ని అనుగ్రహిస్తారని చెప్పి పంపారని, తన వద్ద తిరుగు ఛార్జీలకు డబ్బు లేకపోతే 2వేల రూపాయలుకూడా యిచ్చి పంపారని వారి వాక్కు ఫలించి తనకు యేసయ్య కొడుకునిచ్చాడని, ఈ అద్భుతాన్ని బట్టి తనసతీమణి, ఇంటి వారు ప్రభునిలోనికి వచ్చారని సాక్ష్యమిచ్చాడు.

## సంతాన దీవెన

పెళ్లై 5 సంవత్సరాలైనా తనకు పిల్లలు కలగలేదని, ఎన్ని వైద్యచికిత్సలు చేయించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని ఈ సందర్భంగా రాజమండ్రిలో సభలు జరిగినప్పుడు అక్కడున్న తమ తల్లి సోఫియాగారు శాంతవర్ధన్‌గారికి తన సమస్యను వివరించి ప్రార్ధనలు చేయించిందని, వారి T.V. కార్యక్రమాలు చూస్తూ దేవునియందు యింకా విశ్వాసం పెంపొంది వారితో ఫోన్‌లో తాను కూడా ప్రార్ధన చేయించుకోగా,'దేవుడు నీకు సంతానమిస్తున్నాడని శాంతవర్ధన్‌గారు ప్రకటించారని', అలాగే పెళ్లైన తర్వాత 6వ సంవత్సరంలో దేవుడు తనకు కుమార్తెను అనుగ్రహించాడని బెంగ్లూర్‌లో స్థిరపడిన శ్రీమతి.తనూజగారు సాక్ష్యమిచ్చారు.

## పుత్ర సంతాన దీవెన

బెంగ్లూర్ నగరంలో స్థిరపడిన అనంతపురం వాసి శ్రీ.బాలరాజు సాక్ష్యమిస్తూ తనకొక కుమార్తె వుందని తిరిగి తనభార్య గర్భం ధరించినప్పుడు తన గ్రామాన్ని సందర్శించిన దైవజనులు శాంతవర్ధనర్‌గారితో ఆమెప్రార్ధన చేయించుకున్నప్పుడు 'నీకేం పిల్లవాడు కావాలి? అని వారు ఆమెను అడిగినప్పుడు ఆమె ఎవరైనా పర్వాలేదు అన్నప్పుడు అయితే నీకింకొక కూతురునిద్దాంలే అన్నప్పుడు ఆమె భయపడి 'లేదయ్యా! మావైపంతా, మా వంశంలో ఆడపిల్లలే పుట్టారు, మగబిడ్డ కావాలి!' అని దీనంగా అడిగినప్పుడు దైవజనులందుకు సమ్మతించి దేవునిలో మనముండి, ఆయన మాటలు మనలో నిలిచివుంటే మనకేది ఇష్టమో అది అడిగితే దేవుడు తప్పక దయచేస్తాడని చెప్పి(యోహాను15:7), గర్భంలో ఏ శిశువున్నా మగబిడ్డగా మారి, ఈమెకు మగబిడ్డనే పుట్టాలని యేసునామంలో ఆజ్ఞాపించారని ఫలితంగా డాక్టర్లు చెప్పిన తేదీన కాకుండా యింకా ఆలస్యమై తమకు చక్కని మగబిడ్డ జన్మించాడని అంతా యేసయ్య కృప, శాంతవర్ధన్‌గారి ప్రార్ధనా ఫలితమని సాక్ష్యమిచ్చాడు.

## ప్రవక్త ప్రవచనం నెరవేరింది

తాను అబుదాబిలో కొంతకాలం ఇంజనీర్‌గా పనిచేసి చివరికి ఉద్యోగం కోల్పోయి ఇండియాకు రావడం జరిగిందని, బెంగ్లూర్‌లో ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో తన బాల్యకాల మిత్రుడు శాంతవర్ధన్‌గారిని T.V. లో చూసి ఎంతో సంతోషించి తన పరిస్థితి శాంతవర్ధన్‌గారికి ఫోన్‌లో తెలియజేయగా వారు ప్రార్ధించి 'నీవు తిరిగి అబుదాబి వెళ్తావ్. అక్కడ నీకు ఉద్యోగం దొరికి చాలాకాలం అక్కడ ప్రభుని పరిచర్య కూడా జరిగిస్తావని' ప్రవచించారు కానీ, అన్ని దారులు మూసుకొనిపోయాయ్ గల్ఫ్ దేశానికి తిరిగి వెళ్లే పరిస్థితి ఎంతమాత్రం లేదని చెప్పినా శాంతవర్ధన్‌గారు అదేది పట్టించుకోకుండా 'నీవక్కడికి వెళ్తున్నావ్. దేవుడే నిన్ను అబుదాబికి నడిపిస్తున్నాడని గట్టిగా చెప్పారని ఆశ్చర్యకరంగా అక్కడి రాజుగారికి వైద్యం చేసే భారతీయ వైద్యురాలి పిలుపుతో తిరిగి తాను అబుదాబి వెళ్లి పెద్ద Factory Engineer & manager గా 10 సంవత్సరాలు పని చేసి రిటైరై వచ్చానని ఇది నిజంగా తన జీవితంలో జరిగిన మహాద్భుతమని, అలాగే తన కుమార్తె పెళ్లి విషయం వారు ప్రవచించి చెప్పిన సమయానికే ఖచ్చితంగా కుదిరి తదుపరి వివాహం జరిగిందని బెంగ్లూర్ వాస్తవ్యులు శ్రీ.ప్రభాకర్ కాలేబ్ గారు సాక్ష్యమిచ్చారు.

## యవ్వన విధవరాలి కన్నీరు దేవుడుతుడిచాడు

### బిడ్డ పుట్టక ముందే అమె జీవితాన్నిగూర్చి ప్రభువు తెలిపాడు

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నుండి వచ్చి బెంగ్లూర్‌లో స్థిరపడిన వొక సహోదరి స్టేజిపై బహిరంగ సాక్ష్యమిస్తూ హైదరాబాద్ D.G.P. ఆఫీసులో పనిచేస్తున్న తన యవ్వనకుమార్తె భర్త అఖస్మాత్తుగా మరణించాడని తానుకన్నీరు మున్నీరై శాంతవర్ధన్‌గారి వద్దకు వెల్లగా వారు ప్రార్ధించి త్వరలోనే ఆమెకు వివాహం కాబోతోందని పుట్టేబిడ్డ CHAMPION అవుతుందని ప్రవచించి చెప్పారని అలాగేవారు చెప్పినట్లే కేవలం కొన్నిరోజులలోనే ఆమెకు వివాహమై అమెరికాకు వెళ్లిపోయిందని ఆమెకు వొక కుమార్తె పుట్టిందని ఆమె ఆట పాటలలో రాణించి ప్రవక్త ప్రవచనం

ప్రకారం SCHOOL CHAMPION అయి 7 Gold medals గెలుచుకుందని సంతోషంగా సాక్ష్యమివ్వగా ప్రజలు విభ్రాంతి చెంది ప్రభుని మహిమపరచారు. (భవిష్యత్తులో శాంతవర్ధన్‌గారి సభలు బెంగ్లూర్ మహానగరంలో యింకా భారీస్థాయిలో జరగాలని ప్రజలు అనేకమంది ఆకాంక్షించారు. -ప్రార్థించండి).

---Rev.S.R.Thomas (ప్రత్యేక విలేఖరి).

## వార్తావళి ---- శుభసందేశ పరిచర్య వివరాలు

## తూర్పుగోదావరి జిల్లా ఆనపర్తిలో శుభసందేశ, అద్భుత మహాసభలు

ఆనపర్తి పట్టణంలో బైబిల్‌మిషన్ చర్చి నిర్వాహకులు రెవ.నిత్య జీవ స్తోత్రపతి రాజుగారి ఆధ్వర్యంలో జరిగిన మహాసభలలో దైవజనులు డా.M.S.శాంతవర్ధన్‌గారు తమ బృందంతో సహా పాల్గొని మహత్తరమైన పరిచర్య జరిగించారు.

గత సంవత్సరం ఫిబ్రవరిలో 2సార్లు ప్రకటించి సకలసన్నాహాలు చేసినా దైవజనుని తీవ్ర అస్వస్థత వలన ఆ సభలలో దైవజనులు పాల్గొనలేక పోయారు. కానీ వారిని ప్రభువు మృతమైన ఆయన కిడ్నీలు రెండింటిని ఆశ్చర్యకరంగా తిరిగి సజీవం చేసి అద్భుతం జరిగించటంతో దైవజనులు తదుపరి అద్భుతమైన రీతిలో North India మొదలైన చోట్ల జరిగిన సభలలో పాల్గొని విజయవంతమైన పరిచర్య చేయగలిగారు. సమస్త ఘనతా,మహిమ ప్రభునికే చెల్లునుగాక!

పాస్టర్. స్తోత్రపతిరాజుగారు, వారి సోదరి స్తోత్రరాణిగారు తదితరుల సహాయంతో భారీస్థాయిలో విస్తృతమైన సభల ఏర్పాట్లు చేశారు. ఆనపర్తి సంఘకాపరుల అధ్యక్షులు శ్రీ.రావ్‌గారి ఇంటిలో దైవజనులు బృందంవారికి విడిది ఏర్పాటుచేయబడింది. ఈ సభలలో రాజమండ్రి, రాజవోలు, మండపేట తదితర ప్రాంతములన్నిటి నుండీ ప్రజలు వచ్చి పాల్గొన్నారు. ఫిబ్రవరినెల మొదటివారం రాత్రులలో చెలరేగిన మంచు తెమ్మెరల విపరీతమైన చలి ప్రభావాన్ని సైతం ప్రజలు భరించి అర్థరాత్రి వరకు సైతం ప్రజలు దైవసందేశాలను విని స్పందించారు.

ఈ సభలలో ప్రఖ్యాత అంతర్జాతీయ యువసంగీత దర్శకులు డా.జేకిగారి(విజయవాడ) ఆధ్వర్యంలో స్థానిక గానబృందం మరియు శ్రీమతి. వినోలియాహరిబాబు(గుంటూరు), కుమారి సువర్ణ(రాజవోలు) యింకా యితరులనేకులు మధురమైన సంగీత విభావరి జరిగించారు.

మండపేటలో బాప్టిస్టు సంఘాన్ని నడిపిస్తూ, గొప్ప పరిచర్య జరిగిస్తున్న రెవ.మధుకర్‌గారు మొదటిరోజే దైవజనులు శాంతవర్ధన్‌గారిని గూర్చి అద్భుతమైన పరిచయ వాక్కులు పలికారు.

తాను KUWAIT దేశంలో ఉద్యోగం చేసుకొంటూ అక్కడి స్థానికసంఘంలో ACCORDIAN వాయిస్తూ సంగీతపరిచర్య చేస్తున్న సమయంలో శాంతవర్ధన్‌గారు కువాయిట్ దేశానికి వచ్చి అద్భుతమైన పరిచర్య జరిగించి ఆత్మీయ లోతులలోనికి విశ్వాసులను నడిపించారని బలమైన పరిశుద్ధాత్మ పరిచర్య అనుభవం వారి ద్వారానే తామంతా ఆ దేశంలో రుచి చూడగలిగామని సాక్ష్యమిచ్చారు.ఇక్కడ మండపేటలో పరిచర్య చేస్తున్న తాను, బహుమొండి దయ్యంపట్టిన వొక స్త్రీని ఆ దయ్యం నుండీ విడిపించాలని వొక దైవజనురాలిని అర్థించగా ఆమె ఫోన్లోనే ప్రార్థించినా ఆ అపవిత్రాత్మ ఏమాత్రం లక్ష్యపెట్టలేదని, చివరికి దైవజనులు శాంతవర్ధన్‌గారు గుర్తుకువచ్చి వారి నంబర్ Cell Phone లో ప్రయత్నిస్తుండగానే ఆ విషయాన్ని పసిగట్టిన దయ్యం 'అయ్య బాబోయ్! ఆయనకు మాత్రం ఫోన్ చేయకండి. నేనీమెను వదలి వెళ్లిపోతానని ' కేకలు వేసిందని ఫోన్‌లో శాంతవర్ధన్ గారు చేసిన అతిచిన్న ప్రార్థన విని ఆ స్త్రీని చాలా గంటలుగా పీడిస్తున్న అపవిత్రాత్మలు ఆమెను విడిచి పారిపోయాయని సాక్ష్యమిచ్చారు.

దైవజనులు ఉదయకాలమున 'కుటుంబ ఆశీర్వాద సభను కూడా బైబిల్‌మిషన్ చర్చిలో జరిగించారు. స్థానిక హైస్కూల్ గ్రౌండ్స్‌లో జరిగించిబడిన మహాసభలలో పాల్గొని అనేకమంది ప్రభుని హృదిలో చేర్చుకొని ఉజ్జీవింపబడ్డారు. వచ్చే సంవత్సరం కూడా (2012) యిదే తేదీలలో తిరిగి తమ పట్టణంలో మహాసభలు జరిగించాలని సభా నిర్వాహకులు దైవజనులు శాంతవర్ధన్‌గారిని అడిగారు.ప్రార్థించండి.

---ఈశ్వర్,(మా విలేఖరి)

## క్రిష్ణాజిల్లా కంచిక చర్లలో మహాసభలు

2011 ఫిబ్రవరి 7,8,9 తేదీలలో బేతేల్ ఫుల్ గాస్పెల్ మినిస్ట్రీస్ వారిచే రెవ.శాంతయ్యగారి ఆధ్వర్యంలో నిర్వహించిన శుభసందేశ, ఉజ్జీవ,అద్భుత మహాసభలలో దైవజనులు డా.శాంతవర్ధన్‌గారు తమ బృందంతో పాల్గొని 3 రోజులు దైవసందేశాలందించారు. ప్రజలు అర్థరాత్రి 12 గం॥ల వరకూ ఆసక్తితో వారి సందేశాలు విని స్వస్థత ప్రార్థనలు చేయించుకున్నారు. భయంకరమైన మంచులో వణికించే చలిగాలి వాతావరణాన్ని కూడా లెక్క చేయకుండా అనేకమంది ప్రజలు సభల్లో పాల్గొన్నారు.

చివరి రోజు సభకు రెవ.శాంతయ్యగారి ఆత్మీయ తల్లి శ్రీమతి.కాటూరి.శాంతమ్మ గారు ప్రత్యేకంగా దైవజనులు శాంతవర్ధన్‌గారిని కలుసుకోవడానికి విచ్చేశానని చెప్పారు.T.V. లో చూస్తున్న దైవజనులను వారు ముఖాముఖిగా కలుసుకొని ఆనందించి ప్రత్యేక ప్రార్థనలు జరిగించారు. వారి కుమారుడు ప్రఖ్యాత సువార్తికులు శ్రీ.కాటూరి.మోజెస్‌గారు చివరిరోజు మొదటి సందేశాన్ని అందించారు. షిల్లాంగ్‌లో దైవజనులు శాంతవర్ధన్ గారి సభలు జరిపిన పాస్టర్.మోక్షాగారు ఇంగ్లీష్ పాటలు గానం చేసి శుభాకాంక్షలనందించారు.

శ్రీమతి.నిషాబేగం సాక్ష్యమిస్తూ తాను ముస్లిం కుటుంబానికి చెందిన బిడ్డనని బాల్యంలోనే వివాహం జరిగి భర్తను పోగొట్టుకున్నాని

## మీ జీవితానికో అద్భుతం అవసరమా?



బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్
Director, Good News Messengers
ప్రజలందరికీ ఆహ్వానం

అలాగైతే గుంటూరు, కన్నావారితోట 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో
ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు జరిగే
**సంపూర్ణ రాత్రి ప్రార్థనారాధన** లో
బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V. కార్యక్రమ సందేశకులు
(9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసు ప్రభుని కృపవలన సజీవులైన)
**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ గారు**
దైవసందేశమిచ్చి ప్రతి వొక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక : గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు విజయవాడ, గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో (హోటల్ ఐలాపురి వెనుక) వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

### అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు

**శుభవార్త T.V. ఛానెల్లో**
ప్రతిసోమవారం ఉ॥ గం. 6-30 ని.ల నుండి 7 గంటల వరకు
తిరిగి బుధవారం అర్ధరాత్రి 12గంటలకు

**ఆరాధన T.V. ఛానెల్లో**
ప్రతిమంగళవారం ఉదయం గం. 6-30 ని.ల నుండి 7 గంటల వరకు
తిరిగి గురువారం సాయంత్రం 4 గంటలకు

**రక్షణ T.V. ఛానెల్లో**
ప్రతి శుక్రవారం రాత్రి గం. 8-00 ల నుండి 8-30 ని.ల వరకు

**సువార్త వాణి T.V. ఛానెల్లో**
ప్రతి శనివారం రాత్రి గం. 7-30 ని.ల నుండి 8-00 గంటల వరకు

అత్యవసర ప్రార్థనా అక్కరలకు ☎ : (0863) 2354536, సెల్ : 09848113886
E-mail : santhavardhan@yahoo.com Website : www.goodnewsmessengers.org.in

## FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY



M.S. Vikranth Varthan
Director, A.L.S.

ABUNDANT LIFE STUDIES, P.O.BOX-318, GUNTUR-522004 (CELL: 9959952838)
Website : www.abundantlifestudies.org.in
**సమృద్ధి జీవం అధ్యయనాలు**
(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
**అద్భుతఘడియ మాసపత్రిక**
మీ ఇంటిల్లిపాదిని ఉజ్జీవింపచేసే ఈ మాసపత్రిక సంవత్సరచందా రూ. 200/-లు
నేడే ఈ అడ్రస్‌కు పంపండి M.షారోన్, ఎడిటర్, 222, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522004.

## మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి.



Dr. Jakie
Music Director

**జేకి డిజిటల్స్**
1/2 సూర్యటవర్స్ (బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ - 520010
(ఫోన్ : 9849819094)

For Your
VIDEO & AUDIO
NEEDS VISIT
JAKIE DIGITALS,
VIJAYAWADA-520010

# దైవిక మహిమశాల – ఆధ్యాత్మిక కేంద్రం---ABODE OF GOD'S GLORY

**"యెహోవా నీ నివాస మందిరమును నీ తేజోమహిమ నిలుచు స్థలమును–నేను ప్రేమించుచున్నాను"–కీర్తన26:8.**

సర్వశక్తి గల దేవుడు తాను ఎంపికచేసుకున్నఎన్నిక లేని పాత్ర **దైవజనులు డా.M.S.శాంతవర్ధన్ గారికి** 2011 సంవత్సరం నిమిత్తం దర్శనమిచ్చి బయల్పరచిన మహిమశాల ఏర్పాటు నిమిత్తం ప్రార్థించండి.సహాయపడండి.అపారమైన దైవాశీస్సులు పొందుకోండి!

**స్థలం:** విజయవాడ, గుంటూర్ నగరముల మధ్య గల నంబూర్‌లో దాదాపు 2 ఎకరాల స్థలములో బహిరంగ సభాస్థలి **(openair meeting place)**

**మూల్యం: ప్రాజెక్ట్ మొత్తం విలువ 1కోటి, 20 లక్షల రూపాయలు**

వొక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున చెల్లించు 120 మందిని కానీ లేక పదివేల రూపాయల చొప్పున 1200మందిని దేవుడుబయల్పరచిన ఈ ఆధ్యాత్మిక కేంద్రానికి కానుకలిచ్చులాగున దేవుడు లేపునట్లు ప్రార్థించండి.

## అందులో మీరు కూడా వొకరు కావచ్చు.

కనీసం పదివేల రూపాయల కానుక సమర్పించే వారి పేర్లు ఈ కేంద్రంలోలిఖితమవుతాయ్. భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని దర్శించే అశేష ప్రజానీకం ఆధ్యాత్మిక కేంద్ర స్థాపకుల కుటుంబాల నిమిత్తం వారి బిడ్డలు, బిడ్డల బిడ్డల నిమిత్తం ప్రార్థించేలా ఆ పేర్లక్కడ వుంటాయ్. ఈ కేంద్రానికి ఎంతైనా కానుక పంపవచ్చును. పరిమితిలేదు.

మీ చెక్కులను,డ్రాఫ్టులను కేవలం **GOOD NEWS MESSENGERS** పేరు మీద తీసి రిజిస్టర్డ్ పోస్టులో క్రింది అడ్రస్‌కు పంపండి.


**Dr.M.S.Santhavardhan,**
**Director, Good News Messengers,**
**EL-SHADDAI Church, D.No.27-7-5**
**Kannavarithotha 4th Line,**
**Guntur-522004.**


**వివరాలకు ఫోన్లు:** 09848113886,
**Online**లో మీ కానుకలు పంపేవారు తప్పని సరిగా ఆ సంగతి మాకు తెలియచేయండి. **Account Holder: GOOD NEWS MESSENGERS**
**Online NO.:** 117801000003663, **Bank: Indian overses Bank(IOB)**
**Branch: Chandramouli Nagar,Guntur.**

**బెంగ్లూర్‌లో అద్భుత ఘడియ టి.వి.ప్రేక్షకుల గృహ సందర్శన- ప్రత్యేక ప్రార్థనలు**






**గుంటూర్ ఆల్‌నైట్ ప్రేయర్‌లో కొన్ని సాక్ష్యాలు**










గుంటూర్‌లో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తూ శాంతవర్ధన్‌గారి T.V. కార్యక్రమాలుచూసి ఆకర్షించబడి తాను ఎల్షద్దాయ్ చర్చికి వెళ్లి దైవసందేశాలను వినడం ప్రారంభించానని తద్వారా యేసుప్రభుని స్వరక్షకునిగా స్వీకరించి బాప్తీస్మం పొందానని, శాంతవర్ధన్‌గారి ప్రార్ధనల వలన తన హిందూ సహెూద్యోగి వొకరు తనను పెళ్లాడడానికి ముందుకురాగా ముందు అతన్ని చర్చికి వచ్చి దేవునివాక్యం వినమని దైవజనులు శాంతవర్దన్‌గారు అదేశించారని దాంతో అతడు క్రమంగా ఎల్షద్దాయ్ చర్చికి వచ్చి సత్యాన్ని గ్రహించి యేసుక్రీస్తును హృదయంలో చేర్చుకొని బాప్తీస్మం పొందారని తదుపరి శాంతవర్ధన్‌గారే ఎల్షద్దాయ్ చర్చిలో రక్షింపబడిన తమ ఇద్దరికి వివాహం జరిగించారని చేతిలో ఏపైపాకానీ లేని స్థితిలో వారి ప్రార్ధన బలం వలన యేసుప్రభుని కృపతో అనేకమంది సహాయకులులేచి తన వివాహానికి అనేకమంది ప్రముఖులు వచ్చి తన వివాహం ఘనంగా జరిగిందని, తన భర్త ఉద్యోగ భద్రత విషయంలోకూడా యేసుప్రభువే దైవజనుని ప్రార్ధనలువిని అద్భుతాలు జరిగించాడని ఎల్షద్దాయ్ చర్చిలోతాము ఎంతగానో ఆశీర్వదింపబడ్డామని యేసుప్రభువు తమకొక బిడ్డను కూడా ప్రసాదించాడని సాక్ష్యమిచ్చింది.

ఎల్షద్దాయ్ చర్చి ప్రధానగాయని శ్రీమతి.వినోలియా హరిబాబుగారు సుమధుర క్రైస్తవగీతాలను ఆలపించారు.కేరళలో వేదాంత విద్యనభ్యసించిన పాస్టర్.శాంతయ్య గారి కుమార్తె, కుమారుడు, కుమారి.రాజ్ కుమారి, కుమారుడు ప్రసన్న కుమార్ ప్రజలను చక్కని ఆరాధనలోనికి నడిపించి మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ.శేఖర్(నందిగాం) బృంద ఆధ్వర్యంలో చక్కని గీతాలను ఆలపించారు. శ్రీమతి.వేమారాణి, శ్రీమతి.పులిరాణి తదితరులు శాంతవర్ధన్‌గారి బృందానికి చక్కని ఆతిధ్యం అందించారు. శ్రీ.బొంద ఇశ్రాయేలు గారి నూతన గృహంలో దైవజనులు శాంతవర్ధన్‌గారికి బస ఏర్పాటు చేయబడింది.ఎల్షద్దాయ్ చర్చి గుంటూర్ నుండి భారతి, బుజ్జిబాబు దంపతులు సభలలో పాల్గొని సాక్ష్యమిచ్చారు.

**********

---రాజేష్,(మా విలేఖరి) .

## స్థానిక, రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ వార్తలు

1. గుంటూర్ నగరంలో ఫిబ్రవరి 4 నుండి 10వ తేదీ వరకు అంతర్జాతీయ సువార్తికులు Dr.T.L.OSBORN గారిచే **MIRACLE LIFE SEMINAR** జరిగింది. తదుపరి గుంట గ్రౌండ్స్‌లో 5 రోజుల అఖిల భారత సమాధాన సువార్త మహాసభలు వారిచే విజయవంతంగా నిర్వహించబడ్డాయ్. సభల చైర్మన్ Rev.Dr.P.N.S.చంద్రబోస్ గారు, Patron Bishop.Dr.M.S.శాంతవర్ధన్‌గారు, యితర నాయకులనేకులు సభల విజయానికి దోహదపడ్డారు.
2. ఫిబ్రవరి 19,20,21 తారీఖులలో Guntur Gunta Grounds లో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్విశత వార్షికోత్సవ మహాసభలు వైభవంగా జరిగాయ్. చైర్మన్ శ్రీమతి నవమణి పీటర్స్, వైస్ ప్రెసిండెంట్ of B.S.I. Rev.Dr. P.N.S.C. Boseతదితర నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలలో అనేక దేశాల నుండి మరియు 16 రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రతినిధులుపాల్గొని సాంస్కృతిక ప్రదర్శనలనిచ్చారు.

   ఈ విశేష మహెూత్సవ సంధర్భంగా Bishop.Dr.M.S.శాంతవర్ధన్‌గారు వ్రాసిన **'సత్యవేద గ్రంధం బైబిల్'** అనే Theme song కు వారి కుమారులు యువ అంతర్జాతీయ సంగీత దర్శకులు Dr.JAKIE గారు సంగీతం సమకూర్చి 200 గాయకులతో అనుదినం సంగీత విభావరిని జరిగించారు. Bishop.Dr.M.S.శాంతవర్ధన్‌గారువ్రాసిన ఆహ్వాన గీతం మరియు **'ఆశించుము ప్రభు'** అనే ఆత్మార్పణ గీతానికి వారి కుమారులు Dr. జేకి గారు సంగీతాన్ని సమకూర్చి వాటిని భరత నాట్యం, కూచిపూడి నాట్యాల ద్వారా ప్రదర్శించి అందరి మన్ననలను పొందారు.సభలలో **Dr.T.L.OSBORN** గారితో పాటు,Robert కాన్విల్‌గారు, మలాయ్‌గారు యితరులుసందేశాలిచ్చారు. చివరి రోజు సభలో ప్రఖ్యాత సువార్తికులు సతీష్ గారు, అనిల్‌గారు కూడా దైవసందేశాలందించారు.
3. పేద విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిగా ఫీజు రిఇంబర్స్‌బెంట్ యిచ్చి వారిని ఆదుకోవాలనే ఆంశం మీద ప్రజానాయకుడు డా. Y.S.జగన్మోహన్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా 7 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రజాహృదయాలననేకం దోచుకున్నారు. ప్రభుత్వం ఈ నిరసనలను పట్టించుకోనేలేదని అనేకుల భావన.
4. ఈజిప్ట్ అధ్యక్షుడు హెూస్నీముబారక్ నియంతృత్వ పాలన అంతమై పోయింది.లిబియా, బెహరీన్ దేశాలలో కూడా తిరుగుబాటు పవనాలు వీచడం ప్రారంభమైంది.
5. తెలంగాణ T.R.S. మరియు J.A.C. యిచ్చిన పిలుపు మేరకు 2 రోజుల సంపూర్ణ బంద్ తెలంగాణా జిల్లాల్లో జరిగింది.

## 40 రాత్రుల ఉపవాస ప్రార్ధనలు





**2011 మార్చి 9** నుండి గుంటూరు ఎల్షద్దాయ్ చర్చిలో **40 రాత్రులు ఉపవాస ప్రార్ధనలు** ప్రారంభమయ్యాయ్. మీ ప్రార్ధనా అక్కరలను పోస్టకార్డ్ మీద వ్రాసి మీ స్పష్టమైన పోస్టల్ అడ్రస్, ఫోన్ నంబర్లతో సహా మాకు వెంటనే వ్రాసి పంపండి.

పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు పోస్టకార్డ్‌పై మీరు వ్రాస్తున్న పరీక్షల వివరాలతో (వీలైతే మీ హాల్‌టికెట్ నంబర్లతో సహా తక్షణం వ్రాసి పంపండి. మీ కోసం దైవజనులు శాంతవర్ధన్‌గారు యితరులు ప్రార్ధిస్తారు.

**మా అడ్రస్: అద్భుతఘడియ, పోస్ట్‌బాక్స్ 306, గుంటూర్-522004, ఇండియా.**



# బైబిల్ టీచర్ (పరమ గీతం)

**"నేను నల్లని దాననైనను సౌందర్యవంతురాలను" ---పరమ1:5**

**(సంఘ వధువు యొక్క (POSITIVECONFESSION) సరియైన వొప్పుకోలు)**

**సంఘ వరుని ధృవీకరణ: "నా ప్రియురాలా! నీవు అధిక సుందరివి! నీ యందు కళంకమేదియు లేదు"**

## వ్యాఖ్యానం

నలుపు రంగు చీకటిని, పాపాన్ని సూచిస్తోంది. సహజ సిద్ధంగా మానవులమైన మనం ఆదాముచేసిన పాపాన్ని బట్టి ఈ లోకంలో పాపులుగా పుట్టి(జన్మ పాపం) పాపం జరిగిస్తున్నటికీ (ఖర్మపాపం) యేసుప్రభుని మన జీవితంలో చెర్చుకొని ఆయన రక్తంలో కడగబడినప్పుడు ఆయన రక్త ప్రభావం వలన మహత్తరమైన ఆత్మ సౌందర్యాన్ని పొందుకున్నవారమవుతాము.

దేవుడు మనలో ఏ దోషాన్ని చూడలేడు.అందుకే సంఘవధువు తాను నల్లని దానననినని(negative confession) వొప్పుకొంటున్నప్పటికీ తాను సౌందర్యవంతురాలనని కూడా(positive confession) ధైర్యంగా పలుకుతోంది.

దేవునికృప వలన పరిశుద్ధ పరచబడిన మలినవస్త్రధారి యాజకుడైన యెహోషువా అగ్నిలోనుండి తీయబడిన కొలివి వలె ప్రకాశముతో మండుచున్నాడు. (జెకర్యా3:1-7).

విస్తారమైన పాపాలుచేసిన పాపాత్మురాలు విస్తారంగా ప్రభుని ప్రేమించి ఆయనను నమ్ముకోవడం వలన ఆమె విస్తారమైన పాపాలన్నీ క్షమింపబడి రక్షణ భాగ్యాన్ని పొంది దేవుని సమాధానాన్ని పొందుకొంది.(లూకా7:36-50).

నీతిమంతుడు వొకవేల 7మార్లు పడిపోయినా తిరిగి లేస్తాడు ప్రభువు తన బిడ్డలను తొట్రిల్లకుండా కాపాడగలడు(కీర్తన94:18-19). పడిన వారిని తిరిగి నిలబెట్టగలడు(రోమా14:4) (మీకా7:7) కీర్తన37:23-24) కానీ యిక్కడ ఆ యువతి మేనిఛాయ నల్లగా వుండటానికి కారణం ఆమె కష్టజీవి కావడాన్ని బట్టే. కానీ యితర ఏ కారణమూ లేదు(పరమ1:6). ఆమె, ఆమెను శ్రమలకు గురిచేయడం ఆమె మంచి క్రమశిక్షణలో సౌశీల్యతలో ఎదగడానికి తోడ్పడింది.ఆమె విచ్చలవిడి జీవితాన్ని కలిగిన కవాటము వలెకాక తనశీలాన్ని ప్రభునికొరకు కాపాడుకొనే ప్రాకారంగా వుంటోంది(పరమ8:10).

ఆమె సౌందర్యం, సమస్తం ఆమెలోనే ప్రభుని కోసమే గుప్తంగా దాచబడివున్నాయ్.

అందుకే ఆమె ప్రియుడు ఆమెలో "నా సహోదరి, నా ప్రాణేశ్వరీ, మూయబడిన ఉద్యానవనమా! మూత వేయబడిన జలకూపమా(పరమ4:12) అని సంభోదించి పిలుస్తున్నాడు. ఆమెలోనే పరిశుద్ధాత్మ జీవజల ఊటలున్నాయ్.పరిశుద్ధాత్మ ఫలభరిత ఉద్యానవనమూ వుంది(యోహాను7:37-39). అలా ప్రభునికృప వలన పరిశుద్ధ పరచబడి నీతిమంతులుగా తీర్చబడిన వారిలో తామారు, రూతు, రాహాబనే వేశ్య కూడా క్రీస్తు వంశావళిలో కూర్చబడి వున్నారు.

---

***అనేక ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు వెళ్లి సువార్తను ప్రకటించి ఆత్మలను సంపాదించే దైవజనులతో సమానంగా దైవాశీస్సులను పొందుకోవాలని మీరాశిస్తున్నారా?***

అలాగైతే 1సమూయేలు 30:18 నుండి 35 వచనాలు చదవండి యుద్ధములో పాల్గొన్న వారికి ఎంత భాగమో, ఇంటి వద్ద కావలి వుండి ప్రార్ధిస్తూ యుద్ధభూమిలో వున్న వారికి కావలసి ఆహారాన్ని,సామాగ్రిని **supply** చేసే వారికి కూడా సమాన ఈవులనివ్వడం దేవుని చిత్తం!

అలాగైతే 2011 మార్చి 28 నుండి ఏప్రెల్ 8వ తేదీ వరకు మిజోరాంలో, బర్మా **border** చంపాలో, బర్మాలో డా.శాంతవర్ధన్‌గారు, వారి బృందంచే జరిగే సువార్త దండయాత్రలో మీరు పాలిభాగస్తులుగా వుండగోర్తున్నారా? కనీస అవసరతలు, ప్రయాణఖర్చులు, యితర అక్కరల నిమిత్తం కనీసం 1లక్షరూపాయలు అవసరమని అంచనా వేయబడింది.

ప్రత్యేకంగా యిందు నిమిత్తం కానుకలు పంపగోరే వారు మీచెక్కులు,డ్రాఫ్టులను ఎంతైనా సరే **GOOD NEWS MESSENGERS** పేరున క్రింది అడ్రస్‌కు పంపండి.

**Dr.M.S.Santhavardhan,**
**Director, Good News Messengers,**
**EL-SHADDAI Church, D.No.27-7-5**
**Kannavarithotha 4th Line,**
**Guntur-522004., A.P.**

**'క్రీస్తు నామాన్ని బట్టి మీరు చూపే ప్రేమను మరచి పోవడానికి దేవుడు అన్యాయస్థుడు కాడు" (హెబ్రీ6:10,లూకా16:9).**

# సత్య సాక్ష్యాలు

**'దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన బహిరంగ సాక్ష్యాలు'**

**'......మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి. అప్పుడు మీరు కృతార్థులగుదురు"-2 దిన. 20:20**

## 1. మీ ప్రార్థన నా ప్రత్యర్థుల హృదయాలను మార్చి వేసింది - ప్రమోషన్ దీవెన

శాంతవర్ధన్‌గారు! నా పేరు శ్రీమతి.కె.శైలజహేమంత్ కుమార్. నేను టీచర్‌గా పని చేస్తున్నాను. నాకు promotion కు అనేక అడ్డంకులు ఉండి చాలా క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు మీకు ఫోన్ చేశాను. promotion counseling లో Teacher's ఎవరైతే నాకు వ్యతిరేకంగా promotion ఇవ్వకూడదని అన్నారో మీరు చేసిన ప్రార్థన ఫలితంగా అద్భుతరీతిలో మీ ప్రార్థన ద్వారా వారంతా మారిపోయి ఈమె promotion కు అర్హురాలు. కావున ఖచ్చితంగా promotion ఇవ్వాలని District Educational Officer తో వాదించి నాకు promotion వచ్చేట్లు చేశారు. దేవునికి వందనములు చెల్లించుచున్నాను. మీ ప్రార్థనద్వారా ఈ అద్భుతకార్యము యేసయ్య జరిగించినందును బట్టి ఆయనకే మహిమ స్తోత్రములు అర్పించుచున్నాను. ప్రార్థించిన మీకు నా కృతజ్ఞతా వందనములు. **---శ్రీమతి. కె. శైలజ హేమంత్ కుమార్, కరీంనగర్.**

## 2. అవమాన భారం నుండి విడుదల-సస్పెన్షన్ ఎత్తివేశారు

ప్రియమైన శాంతవర్ధన్ అన్నయ్యకు,

మా వారు suspend అయినారని ప్రార్థించమని మిమ్మల్ని కోరినాను. మీరు ఎంతో ధైర్యంతో ప్రార్థించి దేవుడు తప్పక మేలు చేస్తాడని చెప్పారు. అన్నా, చేయని తప్పుకు suspend అయి చాలా shame గా ఫీలయినారు. కానీ యేసయ్య దయ, కృపవలన మీ ప్రార్థన ఫలితంగా మావారు మరల job లో join అయినారు. దేవునికే మహిమ కలుగును గాక! మీ శక్తివంతమైన ప్రార్థనల నిమిత్తం మీకు మా యొక్క హృదయ పూర్వక వందనాలు. యేసయ్యకే మా కన్నీటి స్తుతులు. **---శ్రీమతి. పుష్పలత, తిరుపతి.**

## 3. అపనింద నుండి తప్పుడు కేసు చెర నుండి విడుదల

దైవజనులు శాంతవర్ధన్ అయ్యగార్కి సమిశ్రగూడెం నుండి అన్నపూర్ణ వ్రాయునది. అయ్యగారండీ నేను హాస్టల్ నందు పని చేయుచున్నాను. గత డిశెంబరు నెలలో మా హాస్టల్ అమ్మాయి క్రిస్టమస్ సెలవులకు ఇంటికని ఎక్కడికి వెళ్లినదీ నాకు దైవసాక్షిగా తెలియదండి. మేడం, వాళ్ల భర్త. నాతోటి వర్కరు నా మీద కేసు పెట్టి నేను పడుపు కంపెనీకి ఆ పిల్లను అమ్మి వేసినానని నిందవేసి అందరికి చెప్పి అల్లరి చేసియున్నారు. అటువంటి క్లిష్టపరిస్థితిలో, ఎటుతోచని స్థితిలో, ఏమి చేయాలో అర్థంకాని అయోమయంలో నాకు మీరే గుర్తుకు వచ్చినారు. వెంటనే మీకు ఫోన్‌చేసి నా పరిస్థితంతా చెప్పి ప్రార్థన చేయమని కోరగా మీరు ఫోన్‌లో 'ప్రభువా! ఈ బిడ్డ మీద పడిన నింద కొట్టివేయమని' నా కోసం బలంగా ప్రార్థించారు. తర్వాత నన్ను police station లో పెట్టినారండి. తర్వాత నన్ను ప్రశ్నించి, చాలా సాక్ష్యాలు అడిగారు కానీ మీ ప్రార్థనా ఫలితంగా నన్ను వారు ఏమీ అనకుండా విడిచి పెట్టినారండి. ప్రార్థించిన మీకు నా వందనాలు. అద్భుతకార్యం చేసిన దేవునికే మహిమ కలుగును గాక!

**---శ్రీమతి. అన్నపూర్ణ, సమిశ్రగూడెం.**

## 4. విశ్వాసియైన వరుడు దొరికాడు

నా పేరు సుధామయి. నేను hyderabad లో Engineering College లో work చేస్తున్నాను. నా సాక్ష్యాన్ని మీ అందరితో share చేసుకోవాలని ఆశపడుతున్నాను. దేవుడు నా జీవితంలో ఎన్నో miracles చేశాడు. శాంతవర్ధన్‌గారి T.V. కార్యక్రమాలు నన్ను ప్రభుని వద్దకు ఆకర్షించి రక్షించాయ్. నేను hindu family నుండి దేవున్ని తెలుసుకున్నాను. అయితే నాకు jesus ని తెలుసుకున్న అబ్బాయి నాకు Life Partner గా రావాలని ఆశపడ్డాను. కానీ నాకు కావాల్సిన match దొరకనేలేదు.

ఒక family ద్వారా శాంతవర్ధన్‌గారు నిర్వహించే all night prayer కు attend అయ్యాను. నేను April-2010 నుండి 7 all night prayers కు attend అయ్యాను. శాంతవర్ధన్ అంకుల్ డిశంబర్‌లో నీకు marriage fix అవుతుందని చెప్పారు. అదే విధంగా దేవుని ఎరిగిన బిడ్డతో నాకు డిశంబర్‌లో engagement జరిగింది. ఇది దేవుని వలన జరిగిన కార్యం. నా గురించి prayer చేసిన శాంతవర్ధన్ అంకుల్‌కి నా thanks తెలియజేస్తున్నాను. సమస్త ఘనత, మహిమ దేవునికే చెల్లును గాక! **---కుమారి. సుధామయి, హైదరాబాద్.**

## 5.రక్షణ భాగ్యం – సర్పకాటు నుండి పరిరక్షణ

నాపేరు ఎస్తేరు రాణి. మేము ఎల్షద్దాయ్ సంఘ సభ్యులం. అసలు నాకు మొదట శాంతవర్ధన్ అయ్యగారంటే ఎవరో తెలియదు. కానీ అయ్యగారి T.V. కార్యక్రమాలు చూచి, అడ్రసు కనుగొని, అయ్యగారి వద్దకువచ్చి నేను, నా భర్త ప్రార్థన చేయించుకొని, ఎల్షద్దాయ్ సంఘ ఆరాధనకు, all night prayer కు క్రమంగా హాజరవుతూ, అద్భుతంగా నేను నా భర్త, రక్షింపబడి అయ్యగారి ద్వారా బాప్తీస్మం కూడా తీసుకున్నాను.

మా జీవితాల్లో ఎన్నో అద్భుతాలను చవిచూచాము. నాకు విపరీతమైన కడుపు నొప్పి వచ్చి భయంకరమైన బాధతో విలవిలాడుతుండగా అయ్యగారు ఫోన్‌లో చేసిన చిన్న ప్రార్థన ద్వారా నాకు సంపూర్ణ స్వస్థత కల్గింది. అంతేగాక, నేను పొలంలో పత్తికోయటానికి వెళ్ళగా నా వెనుక ఏదో కదులుతున్నట్లుండగా ఏదో కుక్కేమోనని ఛాయ్!పో!అన్నాను. కానీ ఆ శబ్దంలో ఏ మార్పు రాలేదు. కుక్క అరుపులు కూడా ఏమి వినిపించక పోవడంతో ఏంటా అని వెనక్కి తిరిగి చూశాను. వెనక్కి తిరిగి చూచేసరికి పడగ విప్పిన పాము నా వైపే చూస్తూ బుసలు కొడుతోంది. నాకు చాలా భయం వేసింది. వెంటనే నేను 3 సార్లు యేసయ్య నన్ను కాపాడు అని అరిచాను. నాకు ఏహాని కలుగలేదు. ఎల్షద్దాయ్ చర్చిలో సాక్ష్యం చెప్తానని అనుకున్నాను. అద్భుతంగా పాము వెళ్ళిపోయింది. కానీ అందరూ నన్ను చాలా భయపెట్టారు. అది నిన్ను వదిలిపెట్టదు. పగపట్టిద్ది.అన్నారు, కానీ అద్భుతకరుడైన యేసయ్య నాకు ఏమికాకుండా (ఇప్పటికి నెల రోజులైనా నేను క్షేమంగా వున్నాను) నన్ను కాపాడాడు. నాకోసం నిరంతరం ప్రార్థించే శాంతవర్ధన్ అయ్యగార్కి నా వందనాలు. నన్ను కాపాడిన యేసయ్యకు మహిమ, ఘనత కలుగును గాక!

**--శ్రీమతి.ఎస్తేరు రాణి, కొర్నిపాడు.**

## 6.DOUBLE BLESSING -------- కవల పిల్లలు పుట్టారు

మాకు వివాహమై 7సం॥రాలు. కానీ ఇంతవరకు సంతానం లేదు. మేము హిందు కమ్మ కుటుంబం నుండి వచ్చాము. శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే all night prayer లో పాల్గోని అయ్యగారిచే ప్రార్థన చేయించుకోగా అయ్యగారు ప్రార్థించి మీరు 7 సార్లు all night prayerకి రండి దేవుడు అద్భుతం చేస్తాడు అని చెప్పి మాకోసం భారంతో ప్రార్థించి చెప్పారు.అలాగే మేము (కర్ణాటక) బళ్లారి నుండి ప్రతి నెల రెండవ శనివారం రాత్రాంతా గుంటూర్‌లో శాంతవర్ధన్‌గారు జరిపించే all night prayer కి 7 సార్లు క్రమంగా వస్తూవున్నాం.ఫలితంగా దేవుడు అద్భుతంగా నాకు కవల పిల్లలను దయచేశాడు. అంతేగాక నేను pregnent గా వున్నప్పుడు నా భర్తకు job పోయింది.నేను వెంటనే శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్‌చేసి ప్రార్థన చేయించుకున్నాను. అద్భుతరీతిగా దేవుడు తిరిగి నా భర్తకు job ను దయచేశాడు. దేవుడు మాకు **DOUBLE BLESSING** ను దయచేశాడు.నాకు చక్కని కవల పిల్లలు పుట్టారు. దేవునికే మహిమ కలుగును గాక! మానిమిత్తం ప్రార్థించిన అయ్యగార్కి నా హృదయపూర్వక వందనాలు.మా కుటుంబమంతా యిప్పుడు ప్రభుని అంగీకరించాం. **---శ్రీమతి.స్వాతి,బళ్ళారి.**

## 7. మరణ అపాయము నుండి విడుదల

మేము హిందుకుటుంబం నుండి వచ్చాం. దేవున్ని నమ్ముకొని శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే all night prayer కి వస్తున్నాం. అయ్యగారు మా కోసం ప్రార్థించి మీరు తప్పకుండా క్రమంగా 7సార్లు రండి అని చెప్పారు. అంతేగాక మా కుమారున్ని young partners plan లో చేర్పించాను. 3వ సారి all night prayer కి నా కుమారుడు నేను పెళ్లికి వెళ్లి అటునుండి అటే వస్తానని, నా బైబిల్ కూడా తీసుకెళ్ళమని చెప్పాడు. మేము guntur, all night prayer కి వచ్చాము.వెంటనే మాకు phone వచ్చింది మా బాబు, మా మేనల్లుడు మోటార్‌బైక్‌పై వస్తుంటే accident అయ్యిందని. మేము ఎంతో కంగారుతో వుండి శాంతవర్ధన్ అయ్యగారిచే prayer చేయించుకొని వెళ్లాము. అద్భుతమేమంటే నా కుమారునికి ఒక్క గాయం కూడా కాలేదు. మా మేనల్లునికి కాలు విరిగిపోయింది.మేము దేవున్ని నమ్ముకొని, నా కుమారున్ని young partners plan లో join చేయడం వల్లే దేవుడు నా బిడ్డని కాపాడాడు. దేవునికే మహిమ కలుగును గాక! మా కోసం ప్రతి నిత్యం ప్రార్థిస్తున్న శాంతవర్ధన్ అయ్యగార్కి నా హృదయపూర్వక వందనాలు.మేము T.V. మ కార్యక్రమం కూడా sponser చేస్తున్నాం. **---శ్రీ.వెంకటేశ్వర రావు, నర్సరావుపేట.**

## 8.సుఖప్రసవం – గర్భధారణ దీవెన

నేను 2010 జూన్ నుండి శాంతవర్ధన్‌గారి ఆల్‌నైట్ ప్రెయర్స్‌కి రావడం మొదలుపెట్టాను దేవుడు ఎన్నో అద్భుతాలు జరిగించారు. మా అత్త కూతురు మున్నికి అంకుల్ ప్రార్థనల ద్వారా గర్భఫలం వచ్చింది. డెలివరీ విషయంలో కూడా అంకుల్ ప్రార్థించి normal deliveray అయ్యిద్ది, ఏం కంగారు పడవద్దు అన్నారు. కానీ last time లో ఎంతో problem లో వుండి డాక్టర్లు ప్రసవం normal గా కాదు ఆపరేషన్ అవసరం అని అనగా నేను ఎంతో కంగారులో వుండి అంకుల్‌కి ఫోన్‌చేసి విషయమంతా చెప్పి ప్రార్థన చేయించాను. తర్వాత మున్నికి క్షేమంగా పాప పుట్టింది. ఈ విషయం వెంటనే అంకుల్‌కి ఫోన్‌చేసి చెప్పాను. అంకుల్ సంతోషించి,దేవుడు నీ జీవితంలో కూడా అద్భుతం చేయబోతున్నాడు అని అన్నారు. నాకసలు ఏమీ అర్థం కాలేదు. ఎందుకంటే అంకల్ ఎప్పుడూ నాకు ప్రార్థన చేసి దేవుని టైంలో నీకు సంతానం దేవుడిస్తాడులే అని చెప్పేవారు. కానీ ఆ రోజు అలా ఎందుకన్నారో అని చాలా ఆలోచించాను. నా కసలు ఏమి అర్థం కాలేదు. తర్వాత తెలిసింది దేవుడు నా గర్భాన్ని తెరిచాడని దేవునికే మహిమ. నాకిప్పుడు 3వ నెల గర్భం. మంచి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.నా నిమిత్తం అనుదినం ప్రార్థిస్తున్న శాంతవర్ధన్ అంకుల్‌గారికి నా హృదయపూర్వక వందనాలు. యేసయ్య నా నిజమైన దేవుడని యిప్పుడు నా బంధు మిత్రులంతా గ్రహిస్తున్నారు.హల్లెలూయా!

**---శ్రీమతి.నూరిగ్రేస్,విజయవాడ.**

## 9. 7 రెట్లు పెరిగిన మా వ్యాపార రాబడి

మేము 8 సం॥రాల నుండి శాంతవర్ధన్ సార్‌గారు నిర్వహించే all night prayer కు, ఎల్షద్దాయ్ సంఘ ఆరాధనల్లో పాల్గొని దేవుని ద్వారా ఎన్నో మేలులను అంకుల్‌గారి ప్రార్ధనలను బట్టి పొందుకున్నాము.నేను వ్యాపారం చేస్తాను. ఆ వ్యాపారంలో నా యొక్క దశమభాగం మొదట 5 వేలుగా వుండేది. దేవుడు అయ్యగారి ప్రార్ధనల ద్వారా ఆస్థాయి నుండి 35 వేలకు హెచ్చించాడు. దేవునికే మహిమ కలుగును గాక! తర్వాత ఒక రైతుకు నేను 5వేలు యిచ్చాను. కానీ అతను నాకు మీరు డబ్బు యివ్వలేదు అని మాట్లాడాడు. నేను అయ్యగారికి ఫోన్ చేసి prayer చేయించుకోగా ఆ తెల్లవారి వుదయమే ఆయన వచ్చి నన్ను క్షమించండి, యివిగోండి 5వేల రూపాయలు అని తెచ్చియిచ్చాడు. మా నిమిత్తం ప్రార్ధించిన అంకుల్ గారికి వందనాలు. **---శ్రీ.రాంబాబు,రెంటచింతల.**

## 10. తప్పిపోయిన మరణ అపాయం

నేను ఎల్షద్దాయ్ సంఘంలో శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించిన 7 రోజులు ఉపవాస ప్రార్ధనలల్లో పాల్గొని చివరి రోజున మావూరికి తిరిగి వెళ్తుండగా మాచర్ల దగ్గర బస్సుచాలా క్రిక్కిరిసి వుండగా బస్సు ఎక్కబోయి క్రింద పడిపోయాను. వెనుక టైరు నా మీదగా వెళ్ళాల్సింది కానీ క్రింద పడినవెంటనే ఎవరో నన్ను ప్రక్కకి త్రిప్పినట్లు ప్రక్కకు తిరిగిపోయాను. అద్భుతంగా దేవుడు నన్ను మరణంనుండి తప్పించాడు. దేవునికే మహిమ కలుగును గాక! మా నిమిత్తం అనుక్షణం ప్రార్ధిస్తున్న అంకుల్‌గారికి వేలాది కృతజ్ఞతా వందనములు చెల్లించుచున్నాము.కృతజ్ఞతగా T.V. కార్యక్రమం sponser చేస్తున్నాము. శాంతవర్ధన్‌గారి ప్రార్ధనల ద్వారా డెంగ్యూ జ్వరం సోకి బ్రతకదన్న నా సహోదరి కూడా ఆశ్చర్యకరంగా యేసు నామంలో స్వస్థపడి బ్రతికింది. దీంతో అన్యులమైన మేము ప్రభుని నమ్ముకున్నాం.నేను శాంతవర్ధన్‌గారి ద్వారా బాప్తీస్మం కూడా తీసుకున్నాను.

**---శ్రీమతి.అపర్ణ రాంబాబు,రెంటచింతల.**

## 11.అమెరికాలోని భర్త తిరిగి వచ్చి ఆదరించాడు

మేము Guntur లో శాంతవర్ధన్ అయ్యగారు నిర్వహించే all night prayer కు 2010 జూన్ నెల నుండి క్రమంగా వస్తున్నాం. మా కుటుంబంలో ఎన్నో సమస్యలు, మా కుమార్తెకు వివాహమై 4 సం॥రాలు అయినా మాఅల్లుడు అమెరికాలో వుండి పాపను, తీసుకొని వెళ్ళక, 6 నెలల నుండి phone చేస్తే phone లో మాట్లాడక, cut చేస్తూ, సంతానం కూడా లేక ఎంతో కృంగిన స్థితిలో వున్న మమ్మును బ్రదర్‌గారు ఎంతో ఆదరించి, ధైర్యపరచి మమ్మల్ని నా కుమార్తెను ఎప్పటికప్పటికి ఓదారుస్తూ ప్రార్ధిస్తుండేవారు. మేము క్రమంగా, నాకుమార్తె, నా భార్య, నేను ముగ్గరం 7 సార్లు all night prayer కి attend అయ్యాము. 7 నెలలు డిశంబర్‌కి అయిపోగా, 7వసారి అయిపోయిందో లేదో, దేవుడు మా జీవితాల్లో మేము అసలు వూహించని అద్భుతం చేశాడు. మేము 7వ సారి all night prayer కి వచ్చి వెళ్ళిన తర్వాత మా పాప అత్తగారు వాళ్ళు మాకు phone చేసి పాపను తీసుకొని రండి అబ్బాయి అమెరికా నుండి వచ్చాడు అని చెప్పారు. అసలు మా చెవుల్ని మేము నమ్మలేకపోయాము. మాపాప కుటుంబాన్ని కట్టేందుకు ప్రార్ధించిన బ్రదర్‌గారికి వేలాది వందనములు. పాప కుటుంబాన్ని, దాంపత్య జీవితాన్ని నిలిపిన యేసయ్యకు మహిమ, ఘనతా చెల్లును గాక! ఆయనకే లెక్కలేనన్ని స్తుతులు. **---శ్రీ.విక్టర్, కడప.**

## 12.రక్షణ భాగ్యం దొరికింది

నేను హిందు కుటుంబానికి చెందినప్పటికి యేసయ్యంటే నాకెంతో ఇష్టం. 13 సం॥రాల నుండి దేవున్ని నా హృదిలోనే ఆరాధిస్తూ వచ్చాను. అలాంటి నాకు దేవుడు ఒక అద్భుతమైన జీవితాన్ని ప్రసాదించాడు. శాంతవర్ధన్ అంకుల్‌గారి ఎల్షద్దాయ్ సంఘ సభ్యురాలైన రాజేశ్వరి రెడ్డిగారి ద్వారా నేను ఎల్షద్దాయ్ సంఘానికి నడిపించబడి శాంతవర్ధన్ అంకుల్ గారిచే బాప్తీస్మం తీసుకునే అవకాశాన్ని మరియు నా 13 సం॥రాల ఆశను యిలా దేవుడు తీర్చాడు. అంతేగాక అంకుల్‌గారు నన్ను ఎంతగానో ప్రార్ధనలో బలపరచాడు.

అంతేగాక నా భర్తకు కొత్త సం॥ వాగ్ధానంగా 'ఆపత్కాలంలో ఆయన నిన్ను తన పర్ణశాలలో కాపాడును' అని ఇచ్చారు. మేము కొత్త vedio shop ఒకటి పెట్టాలని(సొంతంగా) ప్రార్ధన చేయించుకోగా, దేవుడు అంకుల్‌గారి ప్రార్ధనల ద్వారా మేము సొంతంగా vedio shop ను పెట్టుకున్నాం. ఆ తర్వాత చీరాలలో నా భర్తకు ఏదో programme వుందని camera తీసుకొని వెళ్తుండగా ఏమైందో తెలియదు కానీ camera పోయిందని గొప్ప ఆపద నుండి నాభర్త కాపాడబడ్డాడని తెలిసింది. ఆరాత్రి 12 గం॥లకు దేవుడు నాభర్తను క్షేమంగా యింటికి(చీరాల నుండి) తీసుకొని వచ్చాడు. దేవుడు ఆయనిచ్చిన వాగ్ధానాన్ని నాభర్త విషయంలో నెరవేర్చి ఆపత్కాలంలో ఆయన తన రెక్కలనీడలో నాభర్తను దాచి ఎటువంటి కీడు,అపాయం వాటిల్ల కుండా క్షేమంగా నాబర్తను గృహానికి చేర్చాడు. దేవునికే మహిమ కలుగును గాక! మా నిమిత్తం నిత్యం ప్రార్ధించే అంకుల్‌గారికి వందనాలు. **---శ్రీమతి.ధనలక్ష్మీ, గుంటూరు.**

## 13. సేవకు పిలుపు

మాది కడప. నేను Ramcoలో General Manager గా work చేస్తుండేవాన్ని. ఈ మధ్య కాలంలో నాకు ఆరోగ్యం బాగాలేక వుద్యోగానికి వెళ్ళలేక అనారోగ్యంతో వుండగా శాంతవర్ధన్ అయ్యగారి ప్రార్ధనల ద్వారా దేవుడు నన్ను ముట్టి స్వస్థపరచాడు. అంతేగాక 7 నెలలు job లేకుండా వున్నప్పటికీ దేవుడు job వున్నప్పుడు ఏవిధంగా వున్నామో అలాగే ఆ 7 నెలలు అద్భుతంగా పోషించాడు. దేవునికే మహిమ కలుగును గాక! నా బిడ్డల studies లోనేమి, వివాహ విషయాల్లోనేమి ప్రతి విషయంలో అయ్యగారి ప్రార్ధనా సహాయంతోనే మా బిడ్డల కుటుంబాలన్నీ సుఖ,సంతోషాలతో స్థిరపరచబడ్డాయి. మా చిన్న బాబు B.Tech లో కూడా అయ్యగారి ప్రార్ధనల ద్వారా first class లో విజయం పొందుకొని వున్నాడు.అలాగే నేను

Simla లో చేసిన ఉద్యోగానికి సంబంధించిన P.F. రావాల్సి వుండగా అయ్యగారి ప్రార్ధనల ద్వారా correct time కి P.F.ను దేవుడు మాకు వచ్చునట్లు చేశాడు. అలాగే మాకు వున్న యింటి స్థలం అమ్మాలని ఆలోచనతో అయ్యగారిచే దానికి మంచి రేటు రావాలని ప్రార్ధన చేయించుకోగా ఆ స్థలానికి మంచి రేటు వచ్చింది. చివరిగా తిరిగి నా ఉద్యోగం కోసం ప్రార్ధించమని అయ్యగార్ని కోరగా అయ్యగారు నా నిమిత్తం, ఉద్యోగం కోసం ప్రార్ధించి,'నాకు కనుచూపు మేరల్లో కూడా ఉద్యోగ జాడలు కనబడటం లేదు, నీవు దేవుని సేవలో మిగిలినజీవితాన్ని వినియోగించాలని ప్రార్ధనా పూర్వకంగా తెలియపర్చారు. అయ్యగారి వాక్కును బట్టి నా శేషజీవితాన్ని సేవలో ప్రభువుకు నమ్మకమైన బిడ్డగా వాడబడునట్లు ప్రార్థించండి. దేవునికే మహిమ కలుగును గాక! మా నిమిత్తం ప్రతిదినం, ప్రతినిత్యం ప్రార్థిస్తున్న శాంతవర్ధన్ అయ్యగారికి నా వందనాలు. యేసయ్యకు శతకోటి స్తుతి స్తోత్రములు.

**---శ్రీ.ప్రసాద్, కడప**

## 14.కళ్యాణ దీవెన

మీ ప్రార్ధనలను బట్టి నేను దేవున్ని స్తుతిస్తున్నాను. నా కళ్యాణం కుదిరింది. త్వరలో వివాహం జరుగుతుంది. కృతజ్ఞతగా నేను మన అద్భుతఘడియ టి.వి. కార్యక్రమాన్ని వొక దాన్ని sponser చేస్తున్నాను. **---కుమారి.ప్రతీక, చిలకలూరిపేట.**

## 15.సుఖ ప్రసవ దీవెన

మీ ప్రార్ధనను బట్టి వందనాలు. మీరు చెప్పినట్లే దేవుడు నాకు మగ బిడ్డను ప్రసాదించాడు. సుఖ ప్రసవం కూడా జరిగింది. అందుకనే ఒక టి.వి. కార్యక్రమాన్ని sponser చేస్తున్నాం. **---శ్రీమతి.విజయ కమల, తిరుపతి.**

*******

## వరుడు కావలెను

1. **Delhi university లో (Asst. professor)** గా పనిచేస్తూ నెలకు 45 వేల రూపాయల జీతం కలిగిన దేవుని భయంకలిగిన యువతికి వరుడు కావలెను. (DSK-NEL).
2. Software engineer గా HCL, Chennai లో ఉద్యోగం చేస్తున్న క్రైస్తవ యువతికి వరుడు కావలెను. ( ఎత్తు 5.4, ఛామనఛాయ, వయసు 29సం॥. ),(CRS.-DHU).
3. Medical seciences (BUMS) లో Govt. medical officer గా పని చేస్తున్న 26 సం॥రాల యువతికి వరుడు కావలెను. ఎత్తు5.4 ఫెయిర్), (MH-HYD).
4. ఆస్ట్రేలియాలో బ్యాంక్‌లో Software engineer గా పని చేస్తున్న యువతికి వరుడు కావలెను. (divorced, no chilrdren,31 years).(JAY-BAN).
5. హైదరాబాద్‌లో Pharmacy చేసి U.S.లో M.S.చేసిన 27సం॥ల యువతికి తగిన వరుడు కావలెను (SWE-R.DURG).
6. M.B.A.డిస్టింక్షన్‌లో పాసైన 23 ఏండ్ల (ఎత్తు5'3) కమ్మ కుటుంబానికి చెందిన విశ్వాసియైన యువతికి (తల్లి,తనయ విశ్వాసులు) అదే సామాజిక వర్గానికి చెందిన మంచి క్రైస్తవ విశ్వాసి భర్తగా కావలెను. (TIRU-BAP)
7. M.Sc. M.ed చదివి Ph.d చేస్తూ సేవాసక్తి కలిగిన 29సం॥ల యువతికి దైవపరిచర్యలోని ఉన్నత విద్యావంతుడైన వ్యక్తి భర్తగా కావలెను. (SOW-PAT)
8. B.com (M.A.english litt) చదివిన 30సం॥ల క్రైస్తవ యువతికి వరుడు కావలెను. (MAL-RJY)
9. B.Pharmacy చేసిన 25 సంవత్సరాల యువతికి I.A.S. లేక I.R.S.చదివిన వరుడు కావలెను. తండ్రి కేంద్ర సర్వీస్‌లో వున్నారు. ఏకైక కుమార్తె. (MONA-RAJ)
10. డిగ్రీచేసి ప్రభుని నమ్ముకున్న రెడ్డికులానికి చెందిన 25సం॥ల యువతికి అదే సామాజిక వర్గానికి చెందిన మంచి క్రైస్తవ విశ్వాసి భర్తగా కావలెను. (PAD-HAB)

## వధువు కావలెను

1. బెంగుళూర్‌లో Intel Company లో component గా పని చేస్తున్న దేవుని భయకలిగిన బిడ్డకు దేవుని యందు భయభక్తులు కలిగిన యువతి కావలెను. (ఎత్తు5.7,29సం॥రాలు),(SWA-BEL)
2. M.Tech, M.Bed చేసి Software Engineer గా పనిచేస్తున్న యువకునికి వధువు కావలెను(ఎత్తు5.9,30సం॥రాలు)(PS-GNT)
3. Computer Co-Ordinator గా పని చేస్తున్న వైశ్య కన్వర్ట్‌కు చెందిన వరుడుకి అదే కులానికి చెందిన యువతి కావలెను. (NDK-KDP)
4. M.B.A.చదివి లండన్‌లోని బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్న 35సం॥ల క్రైస్తవునికి వధువు కావలెను. తలిదండ్రులు ఆంధ్రులైనను ముంబైలో స్థిరపడ్డారు. (PRAB-BOM)
5. B.B.A.చదివి స్వంత Recording studio కలిగి పనిచేస్తున్న 27సం॥రాల యువకునికి వధువు కావలెను. తల్లి London లో వున్నారు. (SHO-NEL)

## Wedding Bells Congratulations

1.Suresh weds Sudha at Uyyuru 2. Shanthi Swarup weds Sangeetha at Rajahmundry.

3.Cynthia Grace weds Joel at Hyderabad.

## ప్రభువు నందు మృతులు

శ్రీ.వెలమర్తి.ప్రభాకర్ (సికిందరాబాద్).

ఈ కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం.పాఠకులు ఈ కుటుంబ సభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. -ఎడిటర్.

## 2011 ఫిబ్రవరి - బైబిల్ క్విజ్ సమాధానాలు

(1) ఎజ్రా 3:1, (2) ఎజ్రా 2:41,(3) ఎజ్రా 3:12,(4) ఎజ్రా 3:12,(5) ఎజ్రా 6:1,(6) ఎజ్రా 6:16, (7) ఎజ్రా 9:27, (8) ఎజ్రా 10:9, (9) నెహెమ్యా8:9,(10) నెహెమ్యా 8:5.

**విజేతలు : శ్రీ.బి.జీవరత్నం,హైదరాబాద్**

## 2010 మార్చి - బైబిల్ క్విజ్ ప్రశ్నలు

1.యోనా కాలంలో నీనెవెలో ఎంతమంది ప్రజలు నివసించారు?

2.లూకా సువార్తలో చెప్పబడిన ప్రవక్త ఎవరు?

3.శుభ దినమున ఎవరు ఎవరిని దర్శించారు?

4.జనులు ఏ మాట విని తలవంచుకొని నమస్కారం చేశారు?

5.సుబుద్ధి కలిగి పని చేసుకొని వచ్చిన వాడు ఎవడు?

6.దూషించి తీర్పు తీర్చ తెగించని వారెవరు?

7.విశ్వాసము వినుట వలన ఎవరు ఏమి చేయిస్తారు?

8.ఏలియా ఎదుర్కొన్న బయలు ప్రవక్తలెందరు?

9.కనానును జయించడంలో యెహోషువ ఓటమిపొందిన స్థలమేది?

10.సంసోను పట్టుకొన్న నక్కలు ఎన్ని?

మీ సమాధాన పత్రాలు మార్చి 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్ స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి.మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు-522 004. ఇండియా.

### అద్భుతఘడియ యువతాపథకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పథకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/-లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినదేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/-లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

**గమనిక : మీ M.O. లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.**